కర్నూలు | నంద్యాల
వార్త
14 మే, 2023 ఆదివారం పేజీలు 4

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**- బాలుడి ప్రాణాన్ని నిలబెట్టిన సిఎం జగన్‌కు కృతజ్ఞతలు**
**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆలూరు,మే 13,ప్రభాతవార్త :** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం పచ్చరపల్లి గ్రామానికి చెందిన జి వినోద్ అనే బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మంత్రి గుమ్మనూరు జయరాం చలించిపోయారు. అరుదైన వ్యాధితో అల్లాడుతున్న పదేళ్ల వయసున్న బాలుడికి మంత్రి గుమ్మనూరు జయరాం అండగా నిలిచాడు. అల్లోజెనిక్ బోన్ మారో ట్రాన్స్ ప్లంటేషన్ కొరకు కావాల్సి న ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ.13లక్షలు మంజూరు చేయించారు. యుద్ధ ప్రతిపాదికన సిఎం ఆర్ఎఫ్ చెక్కును తెప్పించి భాదితుడి తల్లిదండ్రులకు అందచేశారు. పేదరికం,ఆర్థిక పరిస్థితులు బాగాలేని తమకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,మంత్రి గుమ్మనూరు



జయరాంలు తమ బిడ్డకు ప్రాణం పోసి పునర్జన్మనిచ్చారని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,బాలుడి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాయలసీమలో.. సంతకాల సేకరణ

**-రాయలసీమ ఏడారి కాకుండా పోరాటం**
**- కదలిరండి : బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



**నంద్యాల, మే 13, ప్రభాతవార్త:** ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు అయిన రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్వర్యంలో రాయలసీమ జిల్లాలోని ఒకేసారి 52 నియోజకవర్గాల్లో రాయలసీమను కాపాడుకోవడానికి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ఏర్పాటు చేసినట్లు రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.మే 14వ తేది నుంచి వారం రోజుల పాటు సంతకాల సేకరణ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ నెలలో రంజాన్ పండుగ అనంతరం కర్నూలులోని ఎస్టీబిసి కళాశాల మైదానంలో రాయలసీమ కర్తవ్య దీక్ష చేపట్టి అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, సీయర్ నాయకులు హాజరయి తీర్మానించారు. సిపిఎం సభ్యులు ఎంఏ గఫార్, కాంగ్రెస్‌పార్టీ తరుపున మాజీ మంత్రి శైలజానాద్, కాంగ్రెస్ రా ష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నర్రెడ్డి తులసిరెడ్డి, వైసీపీ నాయకులు కోట్ల హరిచక్ర పాణిరెడ్డి, కాటసాని రామాకాంతరెడ్డి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, సీని యర్ నాయకులు మాజీ ఎంపీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి జెసి దివకార్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు రామచంద్ర య్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండువీరయ్య, వ్యవసా పకులు మందకృష్ణ మాదిగ, విప్లవ ప్రజా నాయకులు గద్దర్ సమక్షంలో సమావేశం విజయవంతం చేశారు. రాయలసీమ బాగుకోసం కృష్ణనదిపై నదిపై రెండు రాష్ట్రాలను కలుపుతూ తీగెల వంతెన బదులు, బ్రిడ్జి కం బ్యారేజ్ వంతెన నిర్మించాలని ఇందు కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సంతకాల సేకరణను తీసుకుపోయే ఇచ్చేందుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్న ట్లు ఆయన పేర్కొన్నారు. రాయలసీమ స్టీరింగ్ కమిటీలో సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మాతో నడిచేందుకు 8498997755కు మిస్‌కాల్ ఇచ్చి మా ఉద్యమంలో చేరాలని ఆయన కోరారు.

- కనిపెంచే అమ్మ..కనిపించే బ్రహ్మ..
- అమ్మ ప్రేమ..పూల కొమ్మ..
- మమతల మూట.. వెన్నెల కోట..
- మాతృమూర్తి లేనిదే సృష్టి లేదు..
- నేడు మదర్స్ డే..మాతృదినోత్సవం..

"అమ్మ.. పేరులో ప్రేమని..పిలుపులో మాధుర్యాన్ని నింపుకున్న అమృతమూర్తి అమ్మ.. అమ్మప్రేమ ఇంత తీయన కనుకనే ఆ భగవంతుడు తనకు కూడా అమ్మ కావాలనుకున్నాడు.. ఈ లోకాన్ని సృష్టించిన ఆ దేవాది దేవుడు కూడా అమ్మ కడుపునే పుట్టాడు.. అంత గొప్పది అమ్మ.. అమ్మప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే.. త్యాగమూ, ప్రేమా కలిస్తే అందులో నుంచి అమ్మే పుట్టుకొస్తుంది.. అమ్మకు ప్రత్యామ్నయం లేదు.. అమ్మ ఉన్నచోట అదృష్టం పురివిప్పి ఆడుతుంది.. "అమ్మ అంటే ఓ అనుభూతి.. ఓ అనుబంధం..ఓ ఆప్యాయత..ఓ ఆత్మీయత.. బ్రహ్మ సృష్టించిన వాటిల్లో అమ్మను మించిన దైవం లేదు.. అందుకే మన పెద్దలు సైతం 'మాతృదేవోభవ' అంటూ అమ్మకే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇంట్లో తినడానికి నలుగురు మనుషులు ఉండి.. ఎదురుగా పళ్లెంలో మూడు రొట్టేలే ఉన్నప్పుడు నాకు ఆకలిగా లేదు అని చెప్పగలిగే త్యాగమయి అమ్మ.. అందుకే "పెదవే పలికిన మాటల్లోను తీయని మాటే అమ్మ"..అంటూ పాట రూపంలో తెలపగా, మరో కవి తల్లికి మించిన దైవం లేదురా..అమ్మా అని పిలిచినా ఆలకించేవేమ్మా..సృష్టికర్త ఒక బ్రహ్మ.. అతనిని సృష్టించింది ఓ అమ్మ..ఇలా వందల సంఖ్యలోనే తల్లి గొప్పతనం గురించి పాటలు రచించారు. అందుకే అమ్మది ఎప్పుడూ సృష్టిలో అగ్రస్థానమే"..

**కోసిగి, ప్రభాతవార్త :**

• వివరాలు 2లో



# అమ్మ..!

## పదాలు తెలియని పెదాలకు.. అమృతవాక్యం..

## అంగరంగ వైభవంగా.. శ్రీ రంగస్వామి రథోత్సవం



**ఆలూరు,మే 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాత్రికి గ్రామంలో వెలసిన శ్రీ రంగ స్వామి రథోత్స వం శనివారం అశేష భక్త జనం మధ్య అంగ రంగ వైభవంగా జరిగింది. ఉదయం ఆలయంలో శ్రీ రంగ స్వామి,శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి గంగిపూజ, పంచామృతాభిషేకం, కుంకు మార్చన, మహామంగళారతి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. రాత్రి వేలాది మంది భక్తుల నడుమ రథోత్స వ వేడుకలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం చేప ట్టారు. రథోత్స వం సంద ర్భంగా భక్తులు ఆలయానికి చేరుకుని మొక్కుబడులు సమర్పించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరిచంద్రరెడ్డి,సర్పంచ్ పార్వతి, సోమలింగ, రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామస్వామి, డీలర్ రంగ స్వామి, టీచర్ రంగన్న, వీరభద్రరెడ్డి,రామేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామికి.. ప్రత్యేక పూజలు

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**మంత్రాలయం,మే 13,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండో తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహిం చారు. నిత్యపూజల్లో భాగంగా స్వామివారికి వేకువ జామునుండే సుప్రభాతసేవ,నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పల్లక సేవ, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వ హించారు.మూలరాములకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందా వనానికి విశేష పూజలు నిర్వహించారు.సాయంత్రం శ్రీమఠం మాఢ వీధుల్లో స్వామివారికి అశేష భక్తుల మధ్య చెక్క, వెండి,స్వర్ణ రథోత్స వాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు.ఈ పూజల్లో ఏపి నుండేకాక తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.17.31లక్షల ఆదాయం

**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది.తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు విరాళాలు,వివిధ సేవల రూపంలో రూ.17,31,102ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామ చంద్రుడులు తెలిపారు. ఇందులో స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం బనగానపల్లె పట్టణానికి చెందిన కుమ్మరి శివరామ్(శివయ్య),లక్ష్మిదేవి దంపతులు రూ.1,00,016లు,కొలిమిగుండ్లకు చెందిన లోకేపల్లె మద్దిలేటి భార్య బయమ్మ రూ.1,00,016లు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు.భక్తులక ఎలాంటి అసౌకర్యం కలగకుండా చైర్మన్,ఈవోలతోపాటు సీఐ ప్రీతమ్‌రెడ్డి,ఎస్ఐ శివశంకర్‌నాయక్‌ల ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షణ చేయడం జరిగింది.

## తూకాల్లో మోసాలు..!

**- ప్రతి నెల రూ.లక్షల్లో అక్రమ సంపాదన**
**- దయంగా పనిచేస్తున్న ఎంఎల్ఎస్ పాయింట్**
**- కన్నెత్తి చూడని జిల్లా ఉన్నతాధికారులు**
**- రెండు నెలలుగా అందని హమాలీ దింపుడు కూలీలు**

**హొళగుంద,మే 13,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో ప్రతి నెల రేషన్‌కార్డు లబ్దిదారులకు బియ్యం,బ్యాళ్లు,పంచదార పంపిణీ చేస్తుంది. ఆలూరు ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ నుండి ప్రతి నెలా రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మూడు పూటల తిండి అందించాలనే సదుద్దేశ్యంతో నిత్యావసర సరుకులు అందచేస్తుంది. ప్రజా పంపిణీ వ్యవస్థను నిష్పక్షపాతంగా భాధ్యత రహితంగా పని చేయాల్సి న ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ ఓ జిల్లా అధికారి అండదండలతో అక్రమాలకు పాల్పడుతూ మండల కేంద్రాలకు,గ్రామాలకు సరఫరా చేస్తున్న బియ్యాన్ని తూకంలో మోసం చేస్తూ డీలర్లను బురిడీ కొట్టించడమే కాకుండ కార్డుదారులకు సరసమైన తూకాలు అందకుండ ఉండేందుకు తానే కారణమైందని డీలర్లు,ఎండియు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఆలూరు స్టాక్ పాయింట్ హమాలీలు లోడింగ్,అన్‌లోడింగ్ చేయాల్సి ఉన్నప్పటికీ ఆలూరులో మాత్రమే లోడింగ్ చేయించి డీలర్లకు అన్‌లోడింగ్ మీరే చేయించుకోండి రుసుము చెల్లిస్తామని నమ్మబలికి రెండునెలలుగా డీలర్లకు అన్‌లోడింగ్ కూలీ చార్జీలు ఇవ్వకుండ కాలయాపన చేస్తుందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సప్లయ్ స్టాక్ పాయింట్ ద్వారా ప్రతి నెల 53,717మంది కార్డుదారులకు 820మెట్రిక్ టన్నుల బియ్యం,46మెట్రిక్ టన్నుల కందిబ్యాళ్లు,26మెట్రిక్ టన్నుల పంచదార సరఫరా జరుగుతుంది. సివిల్ సప్లయ్ స్టాక్ పాయింట్ నుండి తూకం లేకుండ సంచి ప్రకారం సప్లయ్ చేసే బియ్యంలో బస్తా ఒక కేజీ నుండి 10కేజీల వరకు తరుగు వస్తున్నాయని డీలర్లు లబోదిబోమంటున్నారు. అయితే తూకం వేసి సరుకులు ప్రతి నెలా పంపిణీ చేయాలని ప్రభుత్వ అధికారులు న్యాయాలయాలు గట్టిగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ సదరు ఆదేశాలను బేఖాతరు చేస్తూ తనకు ఇష్టం వచ్చినట్లు ఎంఎలెసి పాయింట్ ఇంచార్జ్ వ్యవహరించడం చూస్తుంటే పలు అనుమానాలకు దారి తీస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆలూరు సివిల్ సప్లయ్ స్టాక్ పాయింట్ ద్వారా ఆలూరు, హొళగుంద, చిప్పగిరి,హాలహర్వి నాలుగు మండలాలకు సరఫరా జరుగుతుంది. 50కిలోల బియ్యం సంచి నుంచి 2 నుంచి 5కిలోల బియ్యం కోతకు గురైతే 328క్వింటాళ్ల బియ్యం పక్కదారి పట్టి క్వింటాలుకు రూ.1000లు చొప్పున లెక్కేస్తే దాదాపు రూ.3లక్షల28వేలు పేద ప్రజల సొమ్ము అవినీతి అధికారుల జేబులోకి వెళుతూ పక్కదారి పడుతున్నట్లు తేటతెల్లమవుతుంది. 50కేజీల 500గ్రాముల బియ్యం బస్తాలో 10నుండి 15కేజీల వరకు బియ్యం తక్కువ రావడంతో డీలర్లు ఎండియు ఆపరేటర్ల మధ్య గొడవ



ఏర్పడుతుందని డీలర్లు లబోదిబోమంటున్నారు. అక్రమాలు అరికట్టేందుకు ప్రభుత్వం చేతిలో అనేక అవినీతి నిర్మూలన సంస్థలు ఉన్నప్పటికీ అక్రమాలు జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతిని అరికట్టడంలో ఉన్నతాధికారులు విఫలమవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ శాఖ అధికారులు స్టాక్ పాయింట్ తూకాల్లో జరిగే అక్రమాలపై విచారణ చేపడితే అవినీతి బయటపడుతుందని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అలాగే ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌లో 4మండలాల డీలర్లు తూకం అడిగితే ఆ నెల డీలర్ పరిస్థితి అంతే. జిల్లా మెట్రోలజీ అధికారులు వెయిటింగ్ మిషన్ ద్వారా ఎటువంటి అవినీతికి పాల్పడకుండ సీల్ వేసిన ఆలూరు ఎంఎల్ఎస్ పాయింట్‌లో మాత్రం తూకం తక్కువగానే వస్తుందని డీలర్లు అంటున్నారు. ఇలా మోసాలకు పాల్పడుతున్న ఎంఎల్ఎస్ పాయింట్ అధికారులపై జిల్లా అధికారులు పూర్తి విచారణ చేసి అడ్డుకట్ట వేయకపోతే డీలర్లతో పాటు కార్డుదారులు బలైపోవాల్సి ందే. అయితే ఈ నెల 2న తహశీల్దార్ కార్యాలయం ముందు 50కిలోల బియ్యం బస్తాకు 17కిలోలు తక్కువగా వస్తుందని డీలర్లు,ఎండియు ఆపరేటర్లు,మండల కన్వినర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసాలు తహశీల్దార్ దృష్టికి వెళ్లగా తహశీల్దార్ సమక్షంలో తూకం వేయగా 50కిలోల బియ్యం బస్తా 33.500 రావడంతో తహశీల్దార్ అవాక్కయ్యారు.



### ఈ జన ప్రభంజనాన్ని చూచి..

## జగన్ తన టీవిని పగులగొట్టి ఉంటాడు..!

**- శ్రీశైలం నియోజకవర్గంలో అనూహ్య స్పందన**
**- ఆనందోత్సాహంలో టిడిపి శ్రేణులు**
**- అడుగు అడుగున ఉవనేతకు హారతులతో మహిళలు**





2లో

**ఆత్మకూరు,మే 13,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి వస్తున్న ఈ జన ప్రభంజనాన్ని వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి తన ప్యాలెస్ ఉన్న టీవీలను పగులగొట్టి ఉంటాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు అన్నారు. శనివారం యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన నారా లోకేష్‌కు శ్రీశైలం నియోజక వర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్ మాండ్ర శివానందరెడ్డి, గౌరు వెంకటరెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసి జనార్ధనరెడ్డి స్వాగతం పలికారు. అడుగు అడుగున మహిళలు హారతులతో మహిళలు నిరాజనాలు పలికారు. కరివేన కె స్టార్ గోడౌన్స్ నుండి ఆత్మకూరు వరకు మూడు కి.మీ.మేర రోడ్లన్ని జనమయం అయ్యాయి.ఆత్మకూరు శివార్లో జరిగిన భహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతు శ్రీశైలం ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం మల్లన్న ఆలయం,భ్రమరాంభికాదేవి, మహానంద్ఈశ్వరుడు కొలువై ఉన్న ఈ పుణ్య భూమిలో వృధాగా పోతున్న కృష్ణా జలాలను రాయలసీమకు తరలించాలని మొదటగా ఆలోచించి మహానీయుడు స్వర్గీయ నందమూరి తారక రామరావు తెలుగుగంగ ప్రాజెక్టు, వెలుగోడు జలాశయం నిర్మించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారన్నారు.ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో నేను పాదయాత్ర చేడం నా అదృష్టమన్నారు. టిడిపి కార్యకర్తల పార్టీ అని జగన్‌రెడ్డిది దొంగల పార్టీ అని, నాలుగేళ్ళలో జగన్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమిలేదని ఇక చేసేది కూడ ఏమిలేదని ప్రజలు ఆయనను ఇంటికి పంపేందుకు సిద్దమయ్యారని చెప్పడానికి ఈ ప్రభంజనమే చెబుతున్నదని ఆయన తెలిపారు. జగన్ పిరికివాడని అందుకు మీ నారాలోకేష్‌ను అడ్డుకునేందుకు చీకటి జీఓ 1ని తెచ్చాడని దానిని హైకోర్టు కొట్టివేసిందని, జీఓ1 పోయింది, 2024లో ఏ1 జెండా పీకేయడం పక్కా, నన్ను అడ్డుకోవడానికి ఏ1 దగ్గర ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని, ఇక పోలీసులను పంపు తున్నాడని వారు పెట్టే అక్రమ కేసులు పెడుతు న్నారని అయిన భయపడేది మా బయోడేటాలోనే లేదన్నారు. ఈ మధ్య ఏ1 మాట్లాడుతున్న మాటలకు ఊసరవెల్లి కూడ షాక్‌కు గురి అవుతున్నట్లుగా ఉందని, జగన్ పేదవాడంట ప్రపంచంలో ఇది ఎనిమిదవ వింత, లక్ష కోట్ల ప్రజాధనాన్ని దొబ్బేసిన వాడు, లక్షరూపాయల చెప్పులు, వెయ్యి రూపాయల బిసలరీ నీరు...

## పట్టపగలే పోలీస్ స్టేషన్ ముందే.. అక్రమ ఇసుక రవాణా..!

**: తుంగభద్ర నుండి యద్దేచ్చగా ఇసుక అక్రమ తరలింపు .. : మాముళ్ళ మత్తులో పోలీసులు..!?**



**నందవరం, మే 13, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నూతన ఇసుక పాలసీ విధానానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రకృతి సంపద అక్రమంగా తరలి పోకుండా ఉండేందుకు పటిష్టమైనటు వంటి చర్యలు తీసుకునే విధంగా స్పెషల్ ఎనో ఫ్రస్మెంట్ బ్యూరో అధికారు లకు సర్వ అధికారాలు అప్పగించారు. ప్రభుత్వం నిర్దేంచిన ఇసుక రీచ్‌ల నుండి మాత్రమే ఇసుక తరలింపులకు అనుమతులు న్నాయి. ఇది ఇలా ఉండగా రాజ్యం.. దొంగల ముఠాలాగ నందవరం మండలం లో రోజు రోజుకు ఇసుక మాఫియా అగడాలు హెచ్చుమీరుతున్నాయి. ఈప్రాంత రైతులు ప్రజలకు వరప్రసాధి నిగా ఉంటూ సాగు, తాగునీటిని అందించే తుంగభద్ర నదిలోకి ఇసుకను కొంత మంది అక్రమార్కులు ఇసుకను అక్రమంగా దోచుకెళ్లుతూ లక్షలకు లక్షల రూపాయలు కూడబెట్టుకుంటున్నారనే అరోపణలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాలకు పాల్పడే ఇలాంటి దోపిడి దారులపై కోరడా ఝులిపించి అవసరమైతే వారిపై పిడియాక్టు నమోదు చేయాల్సి న అధికార యంత్రాంగం నిద్రపోతున్నట్లుగా నటిస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండలంలోని ఇసుక దోపిడి చేసే ముఠా పట్టపగలే అక్రమంగా ఇసుక రవాణా చేస్తు పట్టపగలే తరలిస్తాం పట్టుకొండి చుద్దాం అన్నరీతిలో కొందరు ఈ దందా వ్యవహారాన్ని దర్జాగా కొనసాగిస్తు అడ్డుకునేవారే లేకుండా పోయారన్న విమర్శలు బహాటంగా వినిపిస్తున్నాయి. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేకపోయినా పోలీసులు, అధికార యంత్రాంగం అండదండలు ఆ మాఫీయాకు పుష్క లంగా ఉండడంతో మరింత రెచ్చిపోతూ అధికారులకు సవాళ్లు విసురుతు న్నారు. యద్దేచ్ఛగా నదిలో ఇసుకను ఆ మాఫియా అక్రమంగా దోచుకుంటు న్నారని స్థానికులు చెబుతున్నారు. ఉదయం 10.43 నిమిషాల సమయం లో పట్టపగలే పోలీస్‌స్టేషన్ ముందు నుంచే ఓ ట్రాక్టర్ ఇసుకను అక్రమంగా తరలించిన ఘటనలో శనివారం మండల కేంద్రమైన నందవరంలో చోటుచేసుకుంది. అయితే ఈతతంగ మంతా అక్కడి స్థానికులు చుస్తుండగానే జరగడం గమనార్హం. దీంతో ఇక క్కడి ఇసుక అక్రమారు క్కల అగడాలకు అడ్డు అదుపులేకుండా పోతుంది. ఇంత జరుగుతున్నా పోలీసు అధికారులు మాత్రం తమకేమి పట్ట నట్లుగా చూసి చూడనట్లు వదిలేస్తు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నందవరం ఎస్ఐకి డబ్బులు ముట్టజెప్పి ఇసుక అక్రమా ర్కులు తమ పని కానిచేస్తున్నారన్న అరోపణలు నందవరం మండలంలో కోడై కోస్తుంది. నందవరం మండలంలో ఉన్నతాధికారులు నిఘా పెట్టడంతో పాటు అక్రమార్కులకు అండగా నిలు స్తున్న అధికారులపై కూడ



చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటు న్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి నందవరం అక్రమ ఇసుక రవాణాను అరికడతారా? లేకపోతే కేవలం కంటితుడుపు చర్యకు కేసులు పెట్టి రెవిన్యూ పోలీసు అధికారులు చేతులు దులుపుకుంటారా అనేది వేచిచూడాలి.

**ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు: ఎమ్మిగనూరు గ్రామీణ సిఐ మోహన్‌రెడ్డి:** ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్ రెడ్డిని ఇసుకను ట్రాక్టర్‌తో అక్రమ తరలింపుపై నందవరం వార్త ప్రతినిధి వివరణ కోరగా అ క్రమ ఇసుక తరలిస్తున్న మాఫీయాను ట్రాక్టరును అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ స్పష్టం చేశారు. ఈమాఫియాకు అండదం డలున్నవారిపై కూడ కఠిన చర్యలు చేపడతామని సిఐ వెల్లడించారు.

# పదాలు తెలియని పెదాలకు అమృత వాక్యం.. "అమ్మ"

**నేడు మదర్స్ డే..అందుకే అమ్మకు తెలుపుదాం వందనం..**

నవమాసాలు మోసి, పురిటి నొప్పులు పడుతూ కూడా ఆనందాన్ని అనుభవిస్తూ బిడ్డలకు జన్మనిస్తుంది తల్లి.. బిడ్డ బోసినవ్వులను చూసి అప్పటి వరకు తాను అనుభవించిన బాధనంతటిని మరచిపోతుంది.. బిడ్డ పుట్టింది మొదలు చేతికందివచ్చేంత వరకు తన కంటిపాపలా చూసుకుంటూ మురిసిపోతుంది.. అమ్మ చూపించే ప్రేమలో ఏ కల్మషం ఉండదు.. బిడ్డే తన ప్రపంచంగా భావించి బిడ్డ నవ్వితే నవ్వుతుంది.. ఏడిస్తే లోలోపల కుమిలిపోతోంది.. అనారోగ్యం వస్తే నిద్రహారాలు మాని ఆరోగ్యం కుదుటపడేంత వరకు సేవలు చేస్తుంది.. ఇలా అమ్మ ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది..

ప్రపంచంలో ఏ ప్రాంతాంలోనైనా, ఏ దేశంలోనైనా సంస్కృతులు మారొచ్చేమో కానీ అమ్మ ప్రేమ మాత్రం మారదు..కడుపున నలుసుగా పడిన నాటి నుంచి ఎన్నో కష్ట నష్టాలను ఓర్చి ప్రాణాలకు సైతం తెగించి మనకు జన్మనిస్తుంది అమ్మ..ఆ తరువాత కూడా అపురూపంగా, అల్లారు ముద్దుగా పెంచుతూ తప్పడగులను నరిదిద్దుతూ ప్రేమను పంచి పెడుతుంది.. ప్రపంచంలో డబ్బు లేని వాడు పేదవాడు కాదు, అమ్మ లేని వాడు, అమ్మ ప్రేమను పొందని వాడే అసలైన పేదవాడు.. అందుకే పురాణ కాలం నుంచి నేటి ఆధునిక సమాజం వరకు అమ్మ స్థానం అమ్మదే..

**అన్నింటా అమ్మదే అగ్రస్థానం:**

అనాది కాలం నుంచి ప్రపంచంలోనే ప్రేమకు ప్రతి రూపం అమ్మ అంటారు. నేడు స్త్రీ పురుషులతో సమానంగా వివిధ రంగాల్లో రాణిస్తూ తనకు తానే సాటి అని చాటుతోంది. ఒకవైపు గృహిణిగా, మరోవైపు ఉద్యోగినిగా, అన్నింటికీ మించి అమ్మగా ఆమె నిత్యం తన వంతు బాధ్యత నెరవేరుస్తూనే ఉంటుంది. బిడ్డల బాధ్యత తండ్రికి మాత్రమే పరిమితం కాగా కడుపులో పిండంగా ఏర్పడిన నాటి నుంచి నవమాసాలు మోసి, లాలించి, పెంచి పెద్దచేసి, పెళ్లిళ్లు చేసే వరకు అమ్మ పడే ఆరాటం ఎవరూ వెల కట్టలేనిది.. దేవుడు తాను అందరి వద్దా ఉండలేడు కాబట్టి అమ్మను సృష్టించాడన్నది పెద్దల మాట.. బిడ్డ కడుపు నిండుతుందో లేదో గమనించగలిగేది తల్లి మాత్రమే.. గోరు ముద్దలు తినిపిస్తూ మారాం చేస్తే ఆకాశంలో చందమామను చూపి మురిపించి, మరిపించి, మైమరిచేది తల్లి మాత్రమే..అందరి కన్నా జన్మనిచ్చిన తల్లి గొప్పదని ప్రతి మతంలోనూ చెబుతారు. దేవాలయానికి, చర్చికి, మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేసే కన్నా నీకు జన్మనిచ్చిన తల్లి పాదాలకు నమస్కారం చేస్తే కలిగే పుణ్యం ఎక్కువని పండితులు చెబుతారు.

**నేడు అమ్మకు ఆదరణ కరువు:**

నవమాసాలు మోసి, కని పెంచి పెద్ద చేసిన కొందరు తల్లులు నేడు నిరాధారణకు గురవుతున్నారు. పోటీ ప్రపంచంలో, కంప్యూటర్‌లతో కుస్తీలు పడుతూ, కాసుల సంపాదనే ధ్యేయంగా కనీసం కన్న తల్లిదండ్రులను సైతం పట్టించుకోకుండా వృద్ధాశ్రమంలో వదిలి వెళుతున్నారు. కన్న బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుతుని, ఏ కష్టం తెలియకుండా పెంచితే, కాటికి వచ్చే సమయంలో కనీసం కన్నీళ్లు తుడవడానికి కూడా రాని సంతానాలెన్నో.. ఇలాగేనా మాతృదేవత రుణం తీర్చుకునేది చివరి రోజుల్లో బిడ్డల నుంచి ఇంత ప్రేమే కదా ఆశించేది..విధి వంచితులైన తమ బిడ్డలను కంటికి రెప్పలా చూసుకుంటున్న కొంత మంది తల్లుల ప్రేమ చూస్తే మనసు చలించక మానదు..

**అమ్మకు ఓ బహుమతి ఇద్దాం:**

మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే, ఈ సృష్టిని చూడగలుగుతున్నామంటే అమ్మ..అమ్మే లేకుంటే ఏ జరుగుతుందో ఊహించలేనిది.. నవమాసాలు మోసి పెంచి పెద్ద చేసిన అమ్మకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. చిన్నతనంలోనే అమ్మను కోల్పోయిన ఎందరో వ్యక్తులు ఆ మాటకు కన్నీళ్లతోనే సమాధానమిస్తారు. మనకు బాధ కలిగినా, సంతోషం కలిగినా మొదట పలికే మాట అమ్మా.. మనకు జన్మనిచ్చిన అమ్మను మనసారా ప్రేమిద్దాం.. ఎప్పుడూ మన సంతోషమే కోరుకునే మాతృమూర్తికి ఈ రోజు ఓ చిన్న బహుమతినిచ్చి, అమ్మ మనసును సంతోషపెడదాం..

## ఈ జన ప్రభంజనాన్ని చూచి.. జగన్ తన టీవిని పగులగొట్టి ఉంటాడు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తాగేవాడు, సొంత పేపరు, టీవి చానల్ ఉన్న జగన్ పేదవాడా ప్రజలు ఆలోచించాలన్నారు. 2024లో ఎన్నికల్లో కోటీశ్వరుడు జగన్‌కు కూటికి లేని పేదల మధ్య జరిగే యుద్ధంలో పేదవాడిదే గెలుపని చంద్రబాబు అధికారం చేపట్టడం ఖాయమన్నారు. కరెప్షన్‌కు కేరాఫ్ అడ్రస్సు వైసిపి అయితే సంక్షేమానికి కేర్ ఆఫ్ అడ్రస్సు టిడిపి అన్నారు. జగన్ కుడిచేత్తో పది రూపాయలు ఇచ్చి ఎడమ చేత్తో వంద రూపాయలు దొబ్బేది ఊసరవెల్లి జగన్ అని, తడిసిన ధాన్యాన్ని కొనమని రైతులు అడిగితే ఓ మంత్రి వారిని ఎర్రిపప్ప అని తిట్టి అదే మంటే కొత్త అర్థం బుజ్జినాన్న అంట. మంత్రి డిక్షనరీ ప్రకారం వైసిపిది ఎర్రిపప్ప ప్రభుత్వం,జగన్ ఓ వెర్రిపప్ప సి.ఎం.అని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో నిత్యావసర చార్జీలు, విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు ఆకాశాన్ని అంటాయని,బటన్ నొక్కుడులో కూడ జగన్ తెలివి తేటలను చూపడంలో దిట్ట అని ఒక బటన్ నొక్కగానే మీ ఖాతాలలో రూ.10లు పడుతాయని ఆయన సొంత బటన్ నొక్కగానే జగన్ ఖాతాలో రూ.100లు పడుతాయన్నారు. బలవంతంగా స్టిక్కర్లను అతికించి తీసివేస్తే తన గూండాలచే బెదిరించి సంక్షేమ పథకాలు కట్ అని భయపెడుతున్నాడని ఎవరు భయపడ అక్కరలేదని త్వరలోనే మన ప్రభుత్వం వస్తుందని చంద్రబాబు పాలన వస్తుందని పన్నుల భారంతో పాటు ధరలను తగ్గించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఎన్.ఎం.డి.ఫరూక్, భూమా అఖిలప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు

**దేవనకొండ,మే 13,ప్రబాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో మండల కేంద్రమైన దేవనకొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు కోడిగుడ్ల దస్తగిరి,శ్రీనివాసులు,కాసీం టైలర్,వెంకటేష్‌ల ఆద్వర్యంలో అయ్యప్పస్వామి గుడి దగ్గర ప్రధాన రహదారిలో బాణా సంచా పేలుస్తూ స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

## లోకేష్ పాదయాత్రకు తరలివెళ్లిన టిడిపి శ్రేణులు

**బండిఆత్మకూరు, మే 13, ప్రభాతవార్తః** యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్శి లోకేష్‌కు సంఘీభావం తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు ఆత్మకూరు పట్టణానికి 98వ పాదయాత్రతో వస్తున్న నారా లోకేష్‌కు సంఘీభావం తెలపడానికి పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో నందిపాటి నరసింహారెడ్డి,లాయర్ కృష్ణారెడ్డి, వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు, బోధనం మల్లేశ్వర్‌రెడ్డి, మనోహార్ చౌదరి మహేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో... రెండిళ్లలో చోరీ...!



**ఆదోనిటౌన్, మే13, ప్రభాతవార్త ;** పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో రెండిళ్లలో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. గత మూడు, నాలుగు రోజులక్రితం అదే కాలనీలో ముగ్గురు ఇళ్ల యజమానులు పెళ్లిళ్లలకు, యాత్రకు వెళ్లారు. శుక్రవారం దుండగులు విద్యుత్‌శాఖ సిబ్బంది జగ్గయ్య ఇంట్లో చోరీకి పాల్పడి రూ.30 వేలు నగదు, పది తులాల వెండిని అపహరించారు. అదేరోజు టీచర్లు రమేష్‌నాయుడు, సుధాకర్ ఇళ్లల్లో కూడా దుండగులు చోరీకి యత్నించారు. అయితే జగ్గయ్య శుక్రవారం ఇంటికి చేరుకున్నాడు. టీచర్లు రమేష్‌నాయుడు, సుధాకర్ శనివారం ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో చోరీ జరిగినట్లు తెలుసుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రమేష్‌నాయుడు అనే ఉపాధ్యాయుడి ఇంట్లో ఆరు తులాల బంగారు ఆభరణాలు, ఒక తులం వెండి, రూ.7 వేలు నగదు అపహరణకు గురయ్యింది. అదే కాలనీలోని టీచర్ సుధాకర్ ఇంట్లో రెండు తులాల బంగారం చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంను పరిశలన జరిపినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అవోపా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

– అవోపా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



**ఆదోనిలీగల్, మే13, ప్రభాతవార్త ;** అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ఫౌండర్ కె.ఆర్.క్రిష్ణయ్యశెట్టి 125వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఆదోనిలోని వాసవీ కళ్యాణ మండపంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 125 మంది అర్హులైన వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు చేసి, మందులు, కంటి అద్దాలను విశ్వభారతి ఆస్పత్రి వారి సౌజన్యంతో పంపిణీ చేసినట్లు అవోపా ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కాకుబాల్ నాగేష్ విచ్చేసి ఆదోనిలో అవోపా ఏర్పాటు చేసిన ఒక నెలలోనే ఐదు అద్భుత మెగా సేవా కార్యం క్రమాలు చేసి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రతిఒక్కరు అవోపా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వంకదారు శ్రీనాథ్‌గుప్తా, సెక్రటరీ మిరియాల శ్రీధర్, సభ్యులు ఈరన్నశెట్టి, టీజీ రాంప్రసాద్, మహిళా విభాగ్ సెక్రటరీ మమతశ్రీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటు



**ఆదోనిలీగల్, మే13, ప్రభాతవార్త ;** పట్టణ శివారులోని ఆస్పరి రోడ్డులో వెలిసిన జీవనజ్యోతి ఆశ్రమంలో శనివారం దాత విట్టా సురేంద్రబాబు అనాథలకు అన్నదానం చేశారు. ఆయన సతీమణి విట్టా నిర్మల జ్ఞాపకార్థం, జయంతి సందర్భంగా ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు అన్నదానం, పండ్లు, ఫలహారాలు అందజేశారు. అంతేగాకుండా ఆయన ప్రతినెలా ఒక డబ్బా వంటనూనెను అందిస్తున్నారని, గత పది సంవత్సరాల నుంచి ఆశ్రమానికి సహాయ, సహకారాలు అందజేస్తున్నారని, ఆశ్రమ నిర్వాహకులు ఫిలిప్ ్ర తెలిపారు. శుభ కార్యక్రమాలకు అనవసర ఖర్చు చేయకుండా ఇలాంటి నిరుపేదలకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ భీమా పేదప్రజలకు వరం

– వైసిపి యువ నాయకుడు జయమనోజ్‌రెడ్డి



**ఆదోని రూరల్,మే 13,ప్రబాతవార్త :** వైఎస్సార్ భీమా పేదప్రజలకు ఓ వరమని వైసిపి యువ నాయకుడు వై జయమనోజ్‌రెడ్డి అన్నారు. నెట్టేకల్ గ్రామానికి చెందిన సుభాన్ భాష కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వైఎస్సార్ భీమా పథకం కింద రూ.5లక్షలు సుభాన్ భాష భార్య అకౌంట్ నందు జమకావడంతో శనివారం దానికి సంబంధించిన రూ.5లక్షల బాండ్‌ను యువ నాయకుడు జయమనోజ్‌రెడ్డి భాదిత కుటుంబానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచాడన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. సిఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నెట్టేకల్ సర్పంచ్ ఎన్‌బి రామాంజనేయులు,వెల్ఫేర్,విలేజ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వైద్యులు




**ఆదోని రూరల్,మే 13,ప్రబాతవార్త :** మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించడం లేదని సిపిఎం మండల కమిటీ సభ్యులు తిక్కప్ప,అబ్బాస్,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి లక్ష్మన్న,అయ్యన్నలు మండిపడ్డారు. శనివారం సిపిఎం ఆద్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకు మాత్రమే 30పడకల ఆసుపత్రి అని ఒక్క పడక కూడా సరిగా లేదన్నారు. 24గంటలు పేదలకు వైద్యం చేయడానికి సిబ్బంది,వైద్యులు ఉండాలి కానీ అలాకాకుండ ఉదయం 10గంటలకు వచ్చి 12గంటలకే వైద్యులు వెళ్లిపోతున్నారన్నారు. హాస్పిటల్‌లో ఇద్దరు వైద్యులు ఉండాలి కానీ ఏ ఒక్కరు కూడా సక్రమంగా డ్యుటీ చేయడం లేదని గ్రామప్రజలు తెలియజేశారు. వైద్యానికి వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించడానికి సరైన సౌకర్యం లేకపోవడంతో పట్టణానికి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పై అధికారులు వెంటనే స్పందించి వైద్యులపై చర్యలు తీసుకుని సమయపాలన పాటించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో పాల్గొన్న వాలంటీర్లకు బూట్లు పంపిణి చేసిన తిలక్ గట్టు



**కర్నూలు న్యూసిటి, మే 13, ప్రభాతవార్తః** నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నందికోటూ ్కరు నియోజకవర్గంలో యువగళం వాలంటీర్లకు, రోప్ టీమ్ సభ్యులకు యువగళం సభ్యులందరికి పాదయాత్రలో నడవడం కోసం షూస్ పంపిణి చేసిన ఐటిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు తిలక్ గట్టు. ఎండ వానలో ఎల్లప్పుడు లోకేష్ పాదయాత్రలో ఎల్లప్పుడు యువగళం వాలింటీర్ సభ్యులు కష్టపడుతున్నారని ఎన్నో వందల కిలోమీటర్ల నడుస ్త పార్టీ కోసం ఎంతో కష్టపడుతున్నారని ఎన్నో వందల కిలోమీటర్ల నడుస్తున్నారని వారికి కోసం ఐటిడిపి తరుపున బూట్లు పంపిణి చేయడం ఎంతో సంతోషంగా ఉందని తిలక్ గట్టు తెలిపారు. కార్య క్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు పాల్గొని సభ్యులందరికి యువగళం క్యాంపు నందు పంపిణి చేశారు. వీరితో పాటు బిసిసెల్‌రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవి, టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు సిటి ఉపాధ్యక్షులు రంజిత్, దినేష్‌లు పాల్గొన్నారు.

## పూర్వపువిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

-34 సంవత్సరాల ఒక్కటైన 1988-89వ బ్యాచ్ పదోతరగతి పూర్వపువిద్యార్థులు...



**వెల్దుర్తి,మే13,ప్రబాతవార్త :** వెల్దుర్తి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడ్డ 1988-89వ బ్యాచ్ పదోతరగతి పూర్వపువిద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత శనివారం ఒక్కటయ్యారు. తాము చదువుకున్న పాఠశాల ఇప్పుడు వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలగా మారిపోయింది.తమకు చదువుచెప్పిన గురువులకు ముందుగా పూలతో స్వాగతం పలికారు.వారిని స్టేజిపై కూర్చోబెట్టి శాలువ, పూలమాలలు,వస్త్రాలతో సన్మానించారు.ఈ సందర్భంగా గురువులు శంకరయ్య,శర్మ,శ్రీనివాసరెడ్డి,సుబ్బయ్యలు మాట్లాడుతూ మీరు మాకు చేస్తున్న సన్మానాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామన్నారు.మీరు అభివృద్ధిలోకి వచ్చి పదిమందికి సమాజంలో సేవ చేస్తే మరింత ఆనందం కలుగుతుందన్నారు.అనంతరం పూర్వపువిద్యార్థులు చదువుకున్న సమయంలోని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.అందరు కలిసి గురువులతో సహాంపక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమ నిరా ్వహకులు పూర్వపు విద్యార్థులందరికి జ్ఞాపికలను అందజేశారు.తమ బ్యాచ్‌లోని ముగ్గురికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వపువిద్యార్థులు వి.యం.హరిసింహానాయుడు, పామయ్యయాదవ్,జి.హరినాథ్, పరమేష్, ఖలీల్,అరాఫత్‌హుస్సే న్,ప్రభాకర్,షేక్షావలి,కెపి.ఆచారి,మంగంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 15న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**వెలుగోడు,మే 13,ప్రభాతవార్త:** ఐపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికై ఈ నెల 15న నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మీక సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు శివనాగరాణి, జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ్మానాయక్ పిలుపు నిచ్చారు. శనివారం ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాలను సంధర్శించి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు తగ్గించి పని ప్రదేశాలలో ఫోటో యాప్‌తో కూలీలను మానసికంగా వేధిస్తున్నారని, ఉపాధి కూలీలు ఐక్యంగా పోరాడే 2005 చట్టం లోబడి ఉపాధి పనిని కేంద్రం గ్రామీణ పేదలకు పని కల్పించాలని, రెండు పూటల పనిని రద్దు చేసేంత వరకు కూలీలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని అందులో భాగంగా చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మేటీల సంఘం నాయకులు నూరుల్లా, శంకరమ్మ, పార్వతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఫలితాలు బిజెపికి గుణపాఠం

– ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలక ప్రభుత్వాలు



**దేవనకొండ,మే 13,ప్రబాతవార్త :** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం లాంటివని,పెద్దలకు కొమ్ముకాసి,పేదలకు అన్యాయం చేస్తూ మతం ముసుగులో రాజకీయాలు చేసిన బిజెపికి కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన దేవనకొండలో వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కెవి నారాయణ,అధ్యక్షులు వీరశేఖర్‌లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకి అయిన బిజెపికి కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజలకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు కేంద్రప్రభుత్వం తీసుకుంటుందని అందులో భాగంగా కేంద్రప్రభుత్వం 32కోట్ల పనిదినాలను కల్పిస్తామని చెప్పి 15కోట్లకు తగ్గించడం దారుణమన్నారు. గతంలో ఉపాధి పనుల వద్ద కూలీలకు మౌలిక వసతులు కల్పించేవారని ప్రస్తుత పాలక ప్రభుత్వాలు వాటిని విస్మరించడం జరిగిందన్నారు. దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతుల ఎరువులపై సబ్సీడీ కోత విధించిందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు బటన్ నొక్కి నిధులు చెల్లిస్తూ కూలీలకు వచ్చిన ఉపాధి నిధులను కాంట్రాక్టర్లకు కట్టబెడుతూ యంత్రాలతో పనులు చేస్తూ ఉపాధి పథకానికి తూట్లుపొడుస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం ఓటమి చెందడం శుభ పరిణామమన్నారు. ఉపాధి హామీ పథకం పట్ల బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22న అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ పాల్గొన్నారు.

## ప్రారంభమైన పదవ తరగతి రెమిడియల్ తరగతులు



**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవలే వెలువడిన 10వ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ తరగతులు శనివారం ప్రారంభమ్యాయి. ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు తరగతులు నిర్వహించాలని, ఏఏ సబ్జెట్‌లలో ఫెయిల్ వారి వివరాలు ప్రకారం వారికి సమాచారం ఇచ్చి తరగతులకు హాజరయ్యేలా చూడాలని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేటి నుండి ప్రారంభించినట్లుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ తెలిపారు. మొదటి రోజున ఫెయిల్ 101మంది విద్యార్థులకు గాను ఐదు మంది మాత్రమే హాజరయ్యారని ఆయన తెలిపారు. గైర్హాజరు అయిన వారిని హాజరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హెచ్.ఎం. తెలిపారు. జూలైలో జరిగే సప్లిమెంటరీలో పరీక్షలలో ఉత్తీర్ణులయ్యేలా వీరికి భోధన ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికే మెగా లోక్ అదాలత్

**పత్తికొండ,మే 13,ప్రబాతవార్త :** పెండింగ్ కేసుల పరిష్కారానికే మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పత్తికొండ సివిల్ జడ్జి దివ్య తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఎంసి,డివిసి,సిసి,ఓఎస్, ఎస్‌టిసి పెండింగ్ కేసులను పరిష్కరించారు. విడాకులు,ఆస్తి పంపకాల కేసులో ప్రభాతమ్మకు రూ.16లక్షలను వెంకటరామిరెడ్డి కట్టడం జరిగింది. ఆమె 2021లో వెంకటరామిరెడ్డిపై కోర్టులో కేసు వేసింది. ఈ కేసు లోక్ అదాలత్‌కు రావడంతో ఆమెకు రూ.16లక్షలు అందించి న్యాయం చేశారు. ఈ సందర్భంగా జడ్జి దివ్య మాట్లాడుతూ మెగా లోక్ అదాలత్‌కు ఓఎస్ (ఎం)-10 ,ఓఎస్ (టి)-3,ఎంసి 4,డివిసి 1,సిసి 27,ఎస్‌టిసి 1490 మొత్తం 1535కేసులు రాగా వీటన్నింటిని పరిష్కరించినట్లు తెలిపారు. పెండింగ్ కేసులను పరిష్కారానికే లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షక్షిదారులు కోర్టుల చుట్టు తిరగకుండ లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ క్లర్ ్క రమాదేవి,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం క్రిష్ణయ్య,మాజీ ప్రెసిడెంట్ మారినేను మల్లికార్జున,మధుబాబు,నరసింహాచారి,హరిబాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోకాదలత్‌లో 94 కేసులు పరిష్కారం



**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:** స్తానిక కోర్టు ఆవరణంలో నిర్వహించిన లోకాదలత్‌లో 94 కేసులు పరిష్కారం అయినట్లుగా సీనియర్ సివిల్ జడ్జీ పి.దివాకర్, జూనియర్ సివిల్ జడ్జీ ఎం.పవన్‌కుమార్ తెలిపారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సివిల్ కేసులు 7, క్రిమినల్ కేసులు 73, బ్యాంక్‌లకు సంభంధించిన 14 కేసులు పూర్తి అయినట్లుగా వారు తెలిపారు. లోకాదలత్ ద్వారా ఎలాంటి ఖర్చులు లేకుండా రాజీ చేసుకోవచ్చునని వారు సూచించారు. న్యాయవాదులు, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల హాజరు కోసం ఫోటోయాప్ పద్దతిని రద్దుచేయాలి

– ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు

**శిరివెళ్ల, మే 13, ప్రభాతవార్తః** మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామ పరిధిలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు కూలీల సమస్యలు తెలుసుకొని వారితో సమావేశం నిర్వహించారు. కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈసంవత ్సరం బడ్జెట్‌లో గతం కంటే చాల తక్కువ కేటాయించిందని వారి కూలీల హాజరు కోసం గతంలో ఉన్న విధానాన్ని రద్దుచేసి ఫోటోయాప్ విధానాన్ని తీసుకువచ్చిందని ఈవిధానం వల్ల హాజరైన కూలీలను కూడ హాజరు కాన్నట్లు చూపిస్తుందని తెలిపారు. పనిచేసే ప్రదేశంలో టెంట్లు వేయడం లేదని, తాగునీటి వసతి కల్పించడం లేదని గడపార పనిముట్లు కూడ ఇవ్వడం లేదన్నారు. పనిచేసే ప్రదేశాల్లో తాగునీరు, నీడ వసతి కల్పించాలని రోజు కూలీ రూ.600లు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బాస్కర్, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలను అరికట్టాలి

**దేవనకొండ,మే 13,ప్రబాతవార్త :** కల్తీ విత్తనాలను అరికట్టాలని ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో రైతుసంఘం మండల కమిటీని శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ కొన్ని కంపెనీల విత్తనాలు పత్తి,వేరుశనగ,మిరప లాంటి విత్తనాలు గత ఏడాది పంట ఉత్పత్తిలో మెరుగుగా వచ్చిన విత్తన కంపెనీలు ఈ ఏడాది అదునుగా చూసుకుని ఎమ్మార్పీ రేట్లు కన్నా అధిక ధరలకు అమ్ముతున్నందున రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ ముందు జాగ్రత్తగా తనిఖీలు చేసి రైతులు మేల్కొనే వంటి చర్యలు చేపట్టాలని కోరారు. వైసిపి ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచుతామని చెప్పి వాటిని ఏ మాత్రం సరఫరా చేయడం లేదన్నారు. ఇప్పటికైనా రైతులందరికి పరిమితులు లేకుండ సరిపోయేటన్ని విత్తనాలు, ఎరువులు సబ్సీడీలో ఉంచి రైతులకు అందచేయాలన్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి,నాయకులు కృష్ణారెడ్డి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియకు ఉత్తర్వులు జారీ

**నంద్యాల విద్య, మే 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ ఇంటర్ కళాశాలల్లో 2023-24 విద్యాసంవత ్సరానికి అడ్మిషన్ల ప్ర క్రియను ఈనెల 15 నుంచి అప్లికేషన్లను అమ్ముకోవచ ్చని బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఎంవి శేషగిరి బాబు ప్రత్యే క ఉత్తర్వులు ఆర్‌సి నం.109/ఈ3/2023-24 మేరకు జారీచేసినట్లు ఆర్ఐఓ గురువయ్యాశెట్టి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు ఇంటర్మీడియట్ కోర్సులు జనరల్ ఒకేషనల్ తరగతులకు అడ్మిషన్లను రెండు విడతలుగా విడుదల చేశారు. ఈమేరకు అన్ని కళాశాలలు అడ్మిషన్లకు రిజర్వేషన్ల అమలు సక్రమంగా జరగాలని సూచించారు. అప్లికేషన్లు అమ్ముకోవడానికి మే 15 నుంచి ప్రారంభించాలని జూన్ 14లోపల అప్లికేషన్లు తీసుకొని అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఎస్ఎస్‌సి పాసైన విద్యార్థులు సంబధిత సర్టిఫికెట్లను, టిసిలను తీసుకోవాలన్నారు. అడ్మిషన్ల ప్రక్రియలో రిజర్వేషన్ల విధానం పాటించాలని అదేశాలు జారీచేశారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, బిసిలకు 29 శాతం (అందులో బిసి ఎ 7శాతం, బి 10 శాతం, సి 1 శాతం, డి 7 శాతం, ఈ 4 శాతం) సిడబ్ల్యుఎస్ఎన్ విద్యార్థులకు 3 శాతం, ఎన్‌సిసి, స్పోర్ట్స్‌లకు 5 శాతం, ఎక్స్‌సర్వీస్‌మెన్ వారికి 3 శాతం ఈడబ్ల్యుఎస్ వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బాలికలకు నిబంధనల మేరకు 33.33 శాతం కళాశాలల్లో సీట్ల కేటాయింపు ఉండాలన్నారు. కళాశాలల అడ్మిషన్ల సమయంలో ఒక్కొక్క సెక్షన్‌కు ప్యారామెడికల్ కోర్సులో 30 మంది ఉండేవిధంగా నాన్ ప్యారామెడికల్ కోర్సులకు 40 మంది వుండేవిధంగా చర్యలు తీసుకోవాలి. అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు అడ్మిషన్ సమయంలో తండ్రిపేరుతోపాటు తల్లిపేరు కూడ రికార్డుల్లో నమోదు చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సంపూర్ణ మెజార్టీతో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ



**శిరివెళ్ల, మే 13, ప్రభాతవార్తః** కర్నాటక రాష్ట్రంలో అత్యధికమెజార్టీతో 136 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని ఆళ్లగడ్డ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పుల్లయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవిందపల్లె సమీపంలోఉన్న సింధు వేర్ హౌస్ అవరణలో శనివారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్‌సంపూర్ణ మెజార్టీ సాదించి తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుందన్నారు. ఎవరి మద్దతు లేకుండా కాంగ్రెస్ పార్టీ 136 స్థానాలు కైవసం చేసుకోవడంతో గర్వంగా ఉందని తెలిపారు. కర్నాటక రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదని ప్రజల్లో తిరుగుబాటు రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొందడం జరుగుతుందన్నారు. సుమారు 136 సీట్లు సాధించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడ ప్రజలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీద అవిశ్వాసం ఏర్పడినట్లు ఆంధ్రప్రదేశ్‌లో కూడ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కర్నాటకలో కాంగ్రెస్ గెలుపుతో పత్తికొండలో సంబరాలు



**పత్తికొండ,మే13,ప్రభాతవార్త:** కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో పత్తికొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ క్రాంతినాయుడు ఆధ్వర్యంలో స్తానిక నాలుగు స్తంభాల మండపం వల్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్రాంతినాయుడు మాట్లాడుతూ కర్నాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీకీ పూర్తి మెజార్టీ ఇవ్వడంతో కర్నాటక ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారని దీనికి నిదర్శనమే కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుని ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అలాగే విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏపీని అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే తిరిగి పూర్వవైభవం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు బీజేపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను,మతతత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని,గ్యాస్ సిలిండర్ ధర పెంపుదల,నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారని ఆయన విమర్శించారు.దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు.రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కశ్మీర్‌కు జోడో పాదయాత్ర చేయడంతో కాంగ్రెస్ పార్టీ తిగిరి పుంజుకుటుందని ఆయన తెలియజేశారు.దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం కలిగి ఉన్న మహిళ అరెస్ట్



**ఆదోనిటౌన్, మే13, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని నివాసముంటున్న ఎ.ఉమాదేవి అనే మహిళ వద్ద 32 కర్ణాటక మద్యం ప్యాకెట్లు ఉండగా, ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు శనివారం సెబ్ సీఐ హరిక్రిష్ణ తెలిపారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కర్ణాటక మద్యంపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రామళ్లకోట రేగుల కుంటలో ప్రమాదవశాత్తు విద్యార్థి మృతి

**వెల్దుర్తి,మే13,ప్రభాతవార్త :** మండల పరిధి రామళ్లకోట గ్రామంలోని పుల్లగుమ్మిపేటలో నివాసముంటున్న పరుశరాముడు కళ్యాణి దంపతుల రెండో కుమారుడు యల్లక్రిష్ణ (7) గ్రామ సమీపంలో గల రేగుల కుంటలో ప్రమాదవశాత్తు పడి మృతిచెందాడు.ఈ బాలుడు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నట్లు తెలిసింది.ఇతను రెండో సంతానంగా ఉండడంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు.తల్లితండ్రులు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.వీరు రోజువారిలాగే పొలంపనులకు వెళ్లగా ఇంటి వద్ద ఆడుకునే యల్లక్రిష్ణ పొలం వైపుకు వెళ్తున్నట్లు చుట్టుప్రక్కల వారు గమనించారు.పొలం వైపుకు వెళ్లే ఇతర పొలాల రైతులతో వెళ్లాడు.అయితే కుంట వద్ద జారి కుంటలో పడగా వారు చూసి వెంటనే కుంటలో దూకి కాపాడే ప్రయత్నం చేశారు.ఆ విద్యారిని బయటకు తీశారు.అప్పటికే అతను మృతిచెందినట్లు తెలిసింది.ఈ విషయాన్ని తల్లితండ్రులకు తెలుపగా వారు తమ కుమారుడి శవాన్ని ఇంటికి తీసుకొచ్చారు.ఉదయం నవ్వుతూ వెళ్లిరండి అమ్మ ,నాన్న అని చెప్పిన కుమారుడు ఇలా అకాల మరణం చెందడంతో వారు జీర్ణించుకోలేక రోధిస్తున్న తీరు చూపరులను కంట తడి పెట్టించింది.వీరిని ప్రభుత్వం.అధికారులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పూర్వపు విద్యార్థుల అత్మీయ సమ్మేళనం

**శిరివెళ్ల, మే 13, ప్రభాతవార్తః** మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం 1995, 2000 సంవత్సరం పూర్వపు విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఎం రసూల్, అద్వాని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 28 వసంతాల వెనుక దాగివున్న అత్మీయత నేడు స్నేహ పరిమళాలతో ఆహ్వానిస్తుందని తెలిపారు. అలాగే ప్రధానోపాధ్యాయులకు, టీచర్లకు సన్మానసభ ఉంటుందని వారు తెలిపారు.

## పాదయాత్రలో చెప్పినవాటిని చేసి చూపించిన జగనన్న-యల్‌వి



**వెలగటూరు(కోవెలకుంట్ల) మే 13,ప్రభాతవార్త :**
మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ గజన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో చెప్పిన వాటిని చేసి చూపించిన ఘనగ అయనకే దక్కిందని వెలగటూరు సర్పంచు యల్‌వి సుదాకరరెడ్డి చెప్పారు.బనగానపల్లె నియోజక వర్గంలోని అన్ని మండలాలకు కళ్యామస్తు పథకము కింద నిదులు మంజూరు కావడము జరిగింది.అందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని వెలగటూరు గ్రామానికిముగ్గురికి మంజూరు కావడముతో అ డబ్బులను యంయల్‌ఎ కాటసానిరామిరెడ్డి అదేశాల మేరకు సర్పంచు యల్‌వి సుదాకరరెడ్డి శనివరాము ఉదయము లబ్దిదారుకలు నగదును పంపినీ చేశారు ఇందులో దరివేసి లావణ్య,గడ్డం జయలక్ష్మి, మాదిగ లక్ష్మిసుదలకు ముగ్గురికి కలిసి రూ 250000 నగదును అందించారు ఈసందర్భముగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పార్టిలకు అతీతంగా అన్ని వర్గాలకు అర్థిక సహాయం ఇందిస్తున్నారని చెప్పారు. అందుకే మనందరము కలిసి మళ్లి అయనకే పట్టకట్టాలని అయన కోరారు.ఈకార్యక్రమంలో సచివాలయ వెల్ఫేరు అసిస్టెంట్ లక్ష్మయ్య, వాలంటరీలు రాజు. సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరసన చేపట్టిన 104 ఉద్యోగులు



**మంత్రాలయం,మే 13,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో 104 ఉద్యోగులు శనివారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.తమ ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు 104 ఉద్యోగి కొండయ్య తెలిపారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ఎంఎంయు వాహన సేవలు గతంలో మాదిరి రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు.ముఖ్యమంత్రి హామీ మేరకు 104 ఉద్యోగులను కాంట్రాక్ట్ లేదా ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు.జిఓ నం.4459 ప్రకారం పిఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని వెల్లడించారు.

## కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం

**– అవినీతి బిజెపి ప్రభుత్వానికి ఇంటికి సాగనంపిన కర్నాటక ప్రజలు**

**నంద్యాల రూరల్, మే 13, ప్రభాతవార్తః** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజావిజయమని అవినీతి బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపారని ఐయుఎంఎల్ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి సలాం మౌలాన తెలిపారు. ఈసందరభంగా ఐయుఎంఎల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఐయుఎంల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఫీదుద్దీన్ మౌలాన, ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి సలాం మౌలాన, జానో జాగో జాతీయ కార్యదర్శి సయ్యద్ మహబూబ్‌బాషలు మాట్లాడుతూ కర్నాటక ప్రజలు బిజెపి అవినీతి కుల మత రాజకీయాలను సమాధి చేస్తు కాంగ్రెస్ పార్టీని గెలిపించచడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో దేశప్రజలందరు కలిసి బిజెపిని దేశం నుంచి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా వైస్ ప్రసిడెంట్ అబ్బాస్, ఖాజా వుశేన్, నంద్యాల ఇంచార్జీ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో గోనెగండ్లలో సంబరాలు

**గోనెగండ్ల,మే 13,ప్రబాతవార్త :** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో గోనెగండ్లలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ లక్ష్మీనారాయణరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ ఎన్ ఖాసీంవలి,మండల కన్వినర్ ఖాసీంవలిలు పాల్గొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ 224స్థానాలకు గాను 136సీట్లతో విజయఢంక మోగించడంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ లక్ష్మీనారాయణరెడ్డి ఆద్వర్యంలో గోనెగండ్లలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద బాణాసంచ కాల్చి స్వీట్లు పంచిపెట్టి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా లక్ష్మి నారాయణరెడ్డి మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు ఎంతో విజ్ఞత కలిగిన వారని అభివృద్ధి,సంక్షేమాన్ని ఇచ్చే కాంగ్రెస్ పార్టీని చూసి పెద్దఎత్తున ఓట్లువేసి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఏపిలో కూడా కాంగ్రెస్ పార్టీ బలపడుతుం దన్నారు. గణేష్,బగిలి దూద్‌పీరా,అజీంభాషా,రాంపురం వలి తదితరులున్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుదాం



**చాగలమర్రి,మే13,ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని కాపాడుదామని డీవనిపెంట ఫారెస్ట్ సెక్షన్ అధికారి కిషోర్ కుమార్ తెలియజేశారు.శనివారం డీఎఫ్‌వో వినీత్ కుమార్,రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతినాయుడు ఆదేశాల మేరకు మండలంలోని డీవనిపెంట చెంచుగూడెంలో పర్యావరణం పై చెంచులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరు ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని దీని వల్ల జరిగే నష్టాలను గ్రామంలో వివరించారు.పర్యావరణంలో భాగంగా ప్రతిఒక్కరు ఇంటి ముందు ఒక చెట్టును నాటాలన్నారు.అలాగే నీటిని,విద్యుత్‌ను కూడా ఆదా చేయాలన్నారు.అనంతరం ప్లాస్టిక్ వినియోగించమంటూ చెంచులతో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు మదనగోపాల్,సుభాష్,ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలి



**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 104లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగభద్రత కల్పించాలని 104 ఉద్యోగులు డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019లో ఇచ్చిన హామీ మేరకు 104 ఎంఎంయు వాహన సేవలను గతంలో వలె రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని వారు కోరారు.104 ఉద్యోగులను కాంట్రాక్ట్ ఏపీవోసీఎస్‌లో అబ్జర్వ్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు.పీఎఫ్,ఈఎస్ఐ సక్రమంగా అమలుచేసి ప్రతినెల వేతనబకాయిలు సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల 104 సిబ్బంది పాల్గొన్నారు.

## సారా విక్రేత అరెస్ట్

**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గానిపల్లె రైల్వేస్టేషన్ వద్ద సారాయి విక్రయిస్తున్న ఎన్.రామానాయక్ అనే వ్యక్తిని శనివారం అరెస్ట్‌చేసి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు.సమాచారం మేరకు సిబ్బందితో దాడిచేసి రామానాయక్ వద్ద నుండి 40లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## టెన్నిస్ క్రికెట్ బాల్ విజేత నంద్యాల



**చాగలమర్రి,మే13,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరిగిన నాల్గవ జూనియర్ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలల్లో విజేతగా నంద్యాల జిల్లా జట్టు నిలిచింది.శనివారం నంద్యాల,కడప జిల్లాలల జట్ల మధ్య జరిగిన ఫైనల్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నంద్యాల జిల్లా జట్టు 12ఓవర్లలో 120 పరుగులు చేయగా కడప జిల్లా జట్టు 12ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 64పరుగులు మాత్రమే చేయడంతో నంద్యాల జిల్లా జట్టు 62పరుగుల తేడాతో విజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది.విజేతగా నిలిచిన నంద్యాల జిల్లా జట్టుకు రన్నర్స్‌గా నిలిచిన కడప జిల్లా జట్టుకు ట్రోఫీలను రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త చక్రంబీడీ ప్రొఫైటర్ ముల్లా షబ్బీర్ అహమ్మద్,హెచ్‌ఎం కోటయ్య,విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా,దాతలు ఇంతియాజ్,ఇర్షాద్,శ్రీకాంత్‌లు జట్లకు ట్రోఫీలను,మెడల్స్‌ను,సర్టిఫికెట్లను అందజేశారు.క్రీడాభివృద్ధికి ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.అనంతరం హెచ్‌ఎంను,చైర్మన్‌ను దాతలను,జిల్లా కార్యదర్శులను,అంపైర్లను నంద్యాల జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమొంటోలను అందజేసి శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రా ష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రేవంత్,జిల్లా కార్యదర్శి కడ్డీ మహబూబ్ బాషా,నంద్యాల జిల్లా ఎస్ఏపీఈటీల అసోసియేషన్ అధ్యక్షులు నాగేం ద్ర,నేషనల్ ఏ గ్రేడ్ అంపైర్ జగన్నాథరావు,పీడీలు దాదాపీర్,షేక్షావలి,నరసింహ,శ్రీనివాసులరెడ్డి,ప్రసాద్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ముడు రిజర్వుడు పోలీసులకు హెల్మెట్ పై అవగాహన..



**కర్నూలు క్రైమ్,మే,13,ప్రభాతవార్త :** ఆర్ముడు రిజర్వుడు పోలీసులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు శనివారం ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా ఆధ్వర్యంలో కర్నూలు ఆర్ముడు రిజర్వుడు పోలీసులకు జిల్లా పోలీసు కార్యాయంలో హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా మాట్లాడుతూ బైక్ నడిపే సమయంలో పోలీసులు హెల్మెట్‌లు ధరించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు.అతివేగంగా మద్యం సేవించి ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిరంగా గమ్యాలను చేరుకోవాలన్నారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకుండా బైక్ నడిపే వారు ప్రమాదాలకు గురైన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు వియస్ రమణ పోతు రాజు శివారెడ్డి ఆర్ ఎస్సైలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్నివిదాలుగా అదుకోంటాము



**ఎమ్మిగనూరు, మే13 ప్రభాతవార్త:** పట్టణంలోని మార కండేయ స్వామి దేవాలయంలో శనివారం సంఘం సభ్యులతో జిల్లా సంఘం అధ్యక్షులు భీమనపల్లి వెంకటసుబ్బయ్య సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం కార్యదర్శి యం ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనకబడి ఉన్న విద్యార్థులకు సంఘం అన్నివిదాలుగా చేయుతనిస్తుందన్నారు. చదువులలో ప్రతిభ కనబరించిన విద్యార్థులకు మొదటి బహమతి రూ 10వేలు, రెండవ బహమతి రూ 7,500, మూడవ బహమతి రూ 5వేలు కాన్సిలేషన్ బహుమతులు రూ 2వేలు ప్రకారం సంఘం నిర్ణయించనట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరించి విద్యార్థులు మార్కుల జాబితా, కుల ద్రువికరణ పత్రము, ఆధార్ కార్డుతో ఈనెల 24న ఎమ్మిగనూరు మార్కండేయ దేవాలయం కార్యలయం నందు అందజేయాలన్నారు. సంప్రదించవలసిన నెం 9966783769, 6302368033, విద్యార్థులు ఈ ఆవకాశాని సద్వినియేగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో భక్త మార కండేయ జాతీయ కార్యవర్గ సభ్యులు శాసం శివదాసు, మాకం నారాయణ, సహయ కార్యదర్శి విశ్వనాథ్, రఘులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామంలో గిరక బండ్ల పోటీలు

**ఎమ్మిగనూరు క్రైం, మే13 ప్రభాతవార్త:** శ్రీ శ్రీశ్రీ మహాయోగి లక్ష్మమ్మ జాతర సందర్భంగా మండల పరిదిలోని కె తిమ్మాపురం గ్రామంలో శనివారం గిరక బండ్ల పోటీలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా ఎమ్మిగనూరు నియోజకవర్గ జనసేన పార్టి ఇంచార్జి రేఖగౌడ్ పాల్గొన్నారు. ముందుగా రేఖాగౌడును గ్రామా జనసేన కార్యకర్తలు ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. గ్రామంలో నిర్వహించిన ఎద్దుల పోటిలను ఆమె తిలకించారు, ఈ పోటిలో పాల్గొని గెలపొందిన ఎద్దుల యజమానులకు మొదటి బహమతి రూ 20116, రెండవ బహమతి రూ 15116, మూడవ బహుమతి రూ 10116, నాల్గవ బహుమతి రూ 5116 రేఖాగౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బజారి, తిమ్మాపురం గ్రామా జనసేన నాయకులు కర్ణం రవి, షబ్బీర్, మునిస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు

## చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి



**బనగానపల్లె,మే13,ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పై ఈనెల 15వ తేదిన తలపెట్టిన చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని 2019 నుండి భవన నిర్మాణ కార్మికులు 32వేల మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికి ఇంతవరకు ఏ ఒక్క పరిహారాన్ని అందజేయకపోవడం దారుణమన్నారు.50సంవత్సరాల వయస్సు గల భవన నిర్మాణ కార్మికులకు సామాజిక పెన్షన్ రూ.6వేలు మంజూరు చేయాలని ఆయన అన్నారు.ఇసుక పాలసీ విధానాన్ని పాత పద్దతిలోనే కొనసాగించాలని,ఇసుక ధరలను తగ్గించి ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు.ఈనెల 15వ తేదిన కలెక్టరేట్ ఎదుట జరుగు ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో ఏఐటీయుసీ నాయకులు బాలహుస్సేన్,వెంకటేశ్వర్లు,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళా మండలి నూతన అధ్యక్షురాలిగా వంకధార స్వర్ణలత



**బనగానపల్లె,మే13,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక అమ్మవారిశాల నందు పట్టణ ఆర్యవైశ్య మహిళా మండలి నూతన అధ్యక్షురాలిగా వంకధార స్వర్ణలత మరియు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ముందుగా అమ్మవారి శాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు గాధంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.అనంతరం వంకధార స్వర్ణలత ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం బాధ్యతయుతంగా పనిచేస్తూ అన్ని విధాలుగా కృషి చేస్తానని కులదేవత శ్రీ వాసవీమాత సాక్షిగా అందరి సమక్షంలో ప్రమాణం చేశారు.

## దేవాలయ భూముల కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వాలి

**– కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్**



**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:** దేవాదాయశాఖ భూములను కౌలు రూపంలో సాగుచేసుకుంటున్న రైతులందరికి ప్రభుత్వం జారీ చేస్తున్న కౌలు రైతు కార్డులను ఇవ్వాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి టి.సుధాకర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు వి.సుబ్బరాయుడులు డిమాండ్ చేశారు.శనివారం మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి,పాలుట్ల రంగస్వామి,కోటగడ్డ ఆంజనేయస్వామి,చెన్నకేశవస్వామి భూములకు సంబంధించిన రైతులకు కౌలు కార్డులు ఇప్పించాలని వారు పాలక మండలి చైర్మన్ బి.సీతారామచంద్రుడుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత దేవాలయాల పరిధిలోని దాదాపు 600ఎకరాల భూములను రైతులు వేలాల ద్వారా రూ.20లక్షల నుండి రూ.24లక్షలు ఒక సంవత్సరానికి కౌలును చెల్లిస్తూ సాగు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈ రైతులు అకాల వర్షాల కారణంగా,కరువు కారణంగా ప్రతి ఏడాది తీవ్ర నష్టాలను చవిచూడడం జరుగుతుందన్నారు.అయితే కనీస ప్రభుత్వాలు ఆదుకునేందుకు అమలు చేస్తున్న పథకాలకు సైతం వీరికి కౌలు కార్డు మంజూరు కాకపోవడంతో అర్హతను కోల్పోతున్నారని వారన్నారు.కేవలం ప్రభుత్వాలు రైతే రాజాంటూ మాటలు చెబుతూ రైతుల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పడం తప్పా ఏ ప్రభుత్వం ఆదుకోలేదని వారు ఆరోపించారు.ప్రతి ఏడాది దాదాపు వందల సంఖ్యలో రైతులు సాగుచేసిన పంటలు చేతికి అందక చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసకుంటున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయిన లేదని వారన్నారు.ప్రభుత్వ తీరు ఇలానే కొనసాగితే రైతులు పంట పండించడం మానుకుంటే ఆకలితో అలమటించి చావాల్సిన రోజులు వస్తాయన్నది గుర్తించకపోతే పెనుప్రమాదం తప్పదని హెచ్చరించారు.ఇకనైనా పాలకపక్షాలు రైతులపట్ల అవగాహన పెంచుకుని ప్రత్యేక సంక్షేమ పథకాలు,చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం రైతులతో కలిసి శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి పాలక మండలి చైర్మన్ బి.సీతారామంచంద్రుడికి వినతిపత్రం అందజేశారు.దీనిని దేవాదాయశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కౌలురైతు కార్డులు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు.ఈ మేరకు చైర్మన్ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు రఘు,రవి,లింగమ్మ,మధు,పరమేష్,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు పుస్తక పఠనం పై అవగాహన



**బేతంచెర్ల,మే13,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు కాలాన్ని సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న జగనన్న సమ్మర్ క్యాంప్‌లో భాగంగా శనివారం పుస్తక పఠనం పై అవగాహన కల్పించడం జరిగింది.పుస్తకాలు చదవడం,వివిధ ఆటల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు దాతలచే మజ్జిగ పంపిణీ చేసినట్లు గ్రంథాలయాధికారి మధుశేఖర్ తెలిపారు.

## కక్షలు మానండి కలిసి బ్రతకండి

**– జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ రహామాన్**
**– మొత్తం కేసులు 432 – జరిమాణ రూపములో వసూలు రూ 1480180**



**కోవెలకుంట్ల,మే 13,ప్రభాతవార్త :** సమాజములో జీవించి ఉన్నంత కాలం ఇది నాది అది నాది అంటు దాని సాదనకు ఒకరిపై ద్వేషము పెంచుకుంటు చిన్న చిన్న ఘర్షనలు పడుతు జైలు పాలై కక్షలు పెంచుకుని ప్యాక్షనిస్టులుగా భయం భయంతో బ్రతకడము కంటే వాటిని వదిలి ఒకరిపై ఒక ప్రేమానురాగాలతోప్రశాంతము బ్రతకడము నేర్చుకో వాలని జూనియర్ సివిల్ జడ్జి షేక్ అబ్దుల్ రహామాన్ కక్షిదారులకు సూచించారు. హైకోర్టు అదేశాల మేరకు శనివారము రాష్ట్ర వ్యాప్తగా మెగా లోక్‌అదాలత్ కార్యక్రమము నిర్వహించారు ఇందులో బాగంగా కోవెలకుంట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి షేక్ అబ్దుల్ రహామాన్ అద్యక్షతన మెగా లోక్‌అదాలత్ నిర్వహించారు.ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నిత్యము ఒకరిపై ఒకరు ద్వేషము పెంచుకుంటు వివాదాలు సృష్టించుకోవడము దాని వల్ల కేసులు సెట్టుకునిజైలు పాలు కావడము తిరగి వచ్చిన పిదప ప్యాక్షనిస్టులు మారి గ్రామాలకు దూరముగా బ్రతకడము కంటే గ్రామీణ ప్రాంతాల్లో అందరు కలసి మెలసి జీవిస్తే గ్రామాబివృద్ధితో పాటు మీ కుటుంబాలు చిన్నాబిన్నము కాకుండా స్వేచ్ఛగా జీవించడానికి వీలు పడుతుందని చెప్పారు. ఈఅదాలత్ కేసుల్లో బాగంగా మొత్తం 432 కేసులకుగాను రూ 14లక్షలు 80వేల 180రూపాయలు వసూలు అయింది, ఇందులో క్రిమినల్ కేసులు 27, భరణము కేసు ఒకటి, గృహింస కేసు, 1,చెక్‌బౌను కేసులు 3, ప్రాముసరి నోటు 1అస్థితగాదా 2, అస్థిని పుల్‌రిజ్టేషన్ చేయించుకున్న కేసు ఒకటిలకు గారు రూ 675400వసూలు అయింది., అలాగే పెట్టి కేసులు 380, నేరము ఒప్పుకున్న కేసులు 6 కలిసి 194780 రూపాయలు వసూలు అయింది.అలాగే ప్రీలిటికేషన్ కేసులు 9కి పరిస్కారము చూపి రూ 610000 వసూలు చేశారు ఇలా లోక్‌అదాలత్ నిర్వహించి మొత్తం 432 కేసులు పరిసా ్కరించి రూ 1480180 వసూలు చేశారు. ఈకార్యక్రమంలో బార్‌అసోషియేషన్ అద్యక్షులు ఖాశీంసాహెబ్,లాయర్లు జియల్ నరసింహాలు, మల్లికార్జునరెడ్డి రమేష్ ఓబులేసు నాగేషు, మదు, శ్రీకాంత్‌శ్రీనివాసులు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అరెస్ట్..!

- రూ.కోటి విలువ చేసే వాహనాలు, సెల్‌ఫోన్ సీజ్ - నలుగురు అరెస్ట్... పరారీలో ఆరు మంది
- రూ.80 లక్షలు నగదు, ఒక మహీంద్రా కారు, రెండు మోటార్‌సైకిళ్లు, నాలుగు సెల్ ఫోన్‌లు స్వాధీనం
- ఫోన్‌లోనే నేషనల్ ఎక్స్ఛేంజ్9 డాట్‌కో వెబ్‌సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగులు
- అక్రమంగా డబ్బు సంపాదించాలనే బెట్టింగులు - బట్టబయలు చేసిన త్రీటౌన్ పోలీసులు



**ఆదోనిటౌన్, మే13, ప్రభాతవార్త ;** అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో కమీషన్‌లు ఆశచూపి వేర్వేరు ప్రాంతాల్లో పది మంది బుకింగ్‌లను ఏర్పాటు చేసుకుని అమాయకులైన ప్రజలను మోసం చేస్తూ నలుగురు ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై త్రీటౌన్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.80 లక్షలు నగదు, ఒక కారు, రెండు బైకులు, నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం స్వాధీనం చేసుకున్న నగదు, ఒక మహీంద్రాకారు, బైకులు, సెల్‌ఫోన్, నలుగురు ముద్దాయిలను చూపుతూ డీయస్పీ శివనారాయణస్వామి వివరాలను వెల్లడించారు. పట్టణంలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతుందన్న సమాచారంతో శుక్రవారం స్థానిక పంజారివాడిలో రెండో ముద్దాయి పింజారి హుసేన్ అలియాస్ చిద్దు ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి ఇంటిపై త్రీటౌన్ సీఐ శ్రీరామ్, ఎస్ఐలు, సిబ్బంది బృందం దాడి చేశారని తెలిపారు. వారిలో మొదటి ముద్దాయి మరాఠీ గేరికి చెందిన బోయ రామన్న కుమారుడు బోయ మహానంది, రెండో ముద్దాయి పింజారివాడికి చెందిన రుక్మద్దీన్ కుమారుడు పింజారి ఉసేన్‌అలియాస్ చిద్దు, మూడో ముద్దాయి రాజేశ్వరినగర్‌కు చెందిన ఖఖదర్‌బాష కుమారుడు పింజరి మహ్మద్, నాలుగో ముద్దాయి తెలంగాణ రాష్ట్రం హైజాక్‌కు చెందిన మద్దిలేటి ఆచారి కుమారుడు వద్ద రాఘవేంద్ర ఆచారిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదు, బైకులు, సెల్‌ఫోననలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నలుగో ముద్దాయి వద్ద రాఘవేంద్ర ఆచారి సుమారు ఐదు సంవత్సరాల నుంచి అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో రూ.వెయ్యికి రూ.300 కమీషన్ ప్రకారంగా వేర్వేరు ప్రాంతాల్లో బుక్కీలను ఏర్పాటు చేసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ డబ్బు సంపాదించేవాడని తెలిపారు. ఆ క్రమంలో మూడేళ్ల క్రితం ఆదోని ప్రాంతానికి చెందిన బోయ మహానందిని పరిచయం చేసుకుని అతని ద్వారా బుక్కీలను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. అందులో మహానంది కుమారుడు రమేష్, పింజారి మహ్మద్‌ఖాసీం, పింజారి హుసేన్ అలియాస్ చిద్దు, ఇస్మాయిల్, గొల్ల భీమ, ప్రతాప్, శ్రీనివాసులు, గౌడవలీ వంటి ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నారు.

**- వెబ్‌సైట్ లింకు ద్వారా..**

ఈ తరహాలో ముందుగా బెట్టింగ్ ఆడే వారికి సెల్‌ఫోన్‌లో వెబ్‌సైల్ లింకు ఇస్తారు. నేషనల్ ఎక్సేంజ్9 డాట్ కో అనే వెబ్‌సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తారు. లింకు ఓపెన్ చేసి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను వారికి ప్రొవైడ్ చేస్తారు. దీంతో మ్యాచ్ అంతా వారికి లైవ్ కనిపిస్తుంది అందులో మ్యాచ్‌ను బట్టి ఆడేవారిపై గెలిచే వారిపైన 1;1.5, 1;2 అనే డిస్‌ప్లే అవుతుంది. అలా డిస్‌ప్లే చేస్తారు. ఎంత అమౌంట్‌కు ఎంత ఆడాలి, ఎంత ఇస్తారు ఫోన్ ద్వారా అమౌంట్ నిష్పత్తిని నోట్ చేసుకుటారని తెలిపారు. దీంతో మ్యాచ్ గెలిస్తే అనుకున్న డబ్బు చెల్లిస్తారు. ఓడిపోతే డబ్బును వెంటనే స్వాధీనం చేసుకుంటారు. ఇలా రూ.వెయ్యికి రూ.300 కమీషన్ బెట్టింగులు నిర్వహిస్తూ కమీషన్‌కు ఆశపడి బెట్టింగ్‌లు చేపడుతూ అమాయకమైన ప్రజలను మోసం చేస్తూ ఏజెంట్లుగా మారారని డీయస్పీ తెలిపారు.

**- ఎవరెవరితో ఎంతెంత స్వాధీనం**

క్రికెట్ బెట్టింగ్ ద్వారా మోసగిస్తూ మొదటి ముద్దాయి మహానంది నుంచి ఒక మహీంద్రా కారు ఎక్స్‌యూవీ-500 మోడల్, రెండు మోటార్ సైకిళ్లు (బజాజ్ పల్సర్, రాయల్ ఎన్‌ఫీల్డ్), ఒక ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్, రూ.30 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో పాటు క్రికెట్ బెట్టింగ్ యాక్ట్ ప్రకారంగా గతంలో ఆదోనిలో మూడు స్టేషన్‌లలో వీరిపై ఎనిమిది కేసులు ఉన్నాయి. అలాగే రెండో ముద్దాయి పింజారిహుసేన్ అలియాస్ చిద్దు నుంచి ఒక సెల్‌ఫోన్, రూ.10 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో పాటు కోసిగి, పెద్దతుంబళం, ఇస్వీ, స్థానిక వన్‌టౌన్, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో ఆరు కేసులు ఉన్నాయి. 3వ ముద్దాయి పింజారి మహ్మద్‌ఖాసీం నుంచి రూ.10 లక్షలు, ఒక సెల్ ఫోన్ ను సీజ్ చేశారు. ఈయనపై ఈ కేసుతో పాటు కోసిగి, ఆదోనిలోని వన్‌టౌన్, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో నాలుగు కేసులు నమోదయ్యి ఉన్నాయి. నాలుగో ముద్దాయి వద్ద రాఘవేంద్ర ఆచారి నుంచి రూ.30 లక్షలు నగదు, ఒక సెల్ఫోన్‌ను సీజ్ చేశారు. ఈయనపై ఈ కేసుతో పాటు తెలంగాణ రాష్ట్రంలో గద్వాలల్‌పోలీస్‌స్టేషన్‌లో క్రికెట్ బెట్టింగ్ యాక్ట్ ప్రకారంగా నాలుగు కేసులు ఉన్నాయి.

**- మొత్తం రూ.కోటి ప్రాపర్టీ సీజ్**

నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.80 లక్షలు నగదు, ఒక కారు, రెండు మోటార్ సైకిళ్ల విలువ రూ.20 లక్షలు కాగా మొత్తం రూ.కోటి వరకు ప్రాపర్టీని సీజ్ చేయడం జరిగిందని డీయస్పీ తెలిపారు. ఇందులో ఆరుగురు ముద్దాయిలు బోయ రమేష్, ఇస్మాయిల్, గొల్ల భీమ, ప్రతాప్, శ్రీనివాసులు, గౌడవలీ పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని, త్వరలో పట్టుకుంటామన్నారు. కేసును చేధించిన త్రీటౌన్ సీఐ శ్రీరామ్, ఎస్ఐలు జయశేఖర్, చిన్నపీరయ్య, పోలీస్‌సిబ్బంది నరేంద్ర, మధు, సోమేష్, కాశీంవలీ, నరసింహా, మంజుకుమార్, మురళీలను డీయస్పీ శివనారాయణస్వామిని అభినందించారు. రూ.కోటి సీజ్ చేసినందుకు ఎస్పీ క్రిష్ణకాంత్ కూడా వారిని అభినందించారు.

## గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు, గడ్డివాములు దగ్ధం

**- రూ.13లక్షల అస్తినష్టం - రెండు బర్రెలు, ఎద్దుకు తీవ్ర గాయాలు**

**బండిఆత్మకూరు, మే 13, ప్రభాతవార్తః** ఇంట్లో ఏవరు లేని సమయంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూరిళ్లు, దానిని అనుకొని వున్న గడ్డివాములు దగ్ధం అయిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. మండలంలోని ఈర్నపాడు గ్రామంలో బండిశేఖర్ పూరిళ్లు, గడ్డివాములు, బంగారం, డబ్బు పూర్తిగా కాలిపోయాయి. అదే గ్రామానికి చెందిన కాశన్న కొట్టం వాములు కూడ మంటల్లో కాలిపోయాయి. బాధితులు బండి శేఖర్ చెప్పిన వివరాల మేరకు శనివారం పనుల నిమిత్తం నంద్యాలకు వెళ్లామని ఏవరులేని సమయంలో గ్యాస్ సిలిండర్ పేలి ఇంటిలో ఉన్న వస్తువులని ంన కాలిబూడిద అయ్యాయని బీరువాలో బంగారం, డబ్బులు, రెండు బర్రెలు, ఒక ఎద్దుకు తీవ్ర గాయాలు అయ్యాయని వారు తెలిపారు. పూర్తిగా కాలిబూడిద అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం తమను అదుకోవాలని కన్నీరు మున్నీరయ్యారు. సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపుచేశారని తెలిపారు. రూ.13 లక్షల మేర అస్తినష్టం జరిగిం దని ప్రభుత్వం అదుకోవాలని బాధితులు కన్నీరు మున్నీరు అయ్యారు. విష యం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు విఆర్ఓ అబ్దుల్ కలాం, ఆర్ఐ సుప్రి య సంఘటన స్థలానికి చేరుకొని కాలిన గుడెసెలను, గడ్డివాములు పరిశీలించి అస్తినష్టం బారీగా జరిగినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు.





## రాహుల్‌పై అప్రజాస్వామ్యబద్దంగా జరిగిన పార్లమెంట్ అనర్హత వేటు కన్నడిగులకు నచ్చలేదు..

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప**



**ఆదోని రూరల్,మే 13,ప్రబాతవార్త :** రాహుల్ గాంధీపై అప్రజాస్వామ్యబద్దంగా జరిగిన పార్లమెంట్ అనర్హత వేటు కన్నడిగులకు నచ్చలేదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప,పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్‌దోకలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శనివారం కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పట్టణ మున్సిపల్ రహదారిలో శ్రీనివాసభవన్ నుండి భీమాస్ సర్కిల్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేలుస్తూ మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకం ఉంచి ఘన విజయాన్ని అందించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బిజెపి ఎన్ని కుయుక్తులు పన్నినా కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారన్నారు. బిజెపి సినిమా రూపంలో అవాస్తవాలను చూపిస్తూ మభ్యపెడుతూ కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేసినా కర్ణాటక రాష్ట్ర ప్రజలు చివరికి కాంగ్రెస్‌కు ఘన విజయాన్ని అందించారన్నారు. భవిష్యత్తులో ఇదే విధంగా దేశంలో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర దేశంలో ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసిందన్నారు. భవిష్యత్తులో ఢిల్లీ రాజధానిలో కాంగ్రెస్ బావుట ఎగురవేసే సమయం కూడా దగ్గర పడిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్,యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్,ఐఎన్‌టియుసి ఇర్ఫాన్,నిసార్ అహ్మద్, మద్దిలేటి, సుంకన్న,ఫరూక్ అహ్మద్,షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి చూపించకపోతే చర్యలు తప్పవు

**- ఉపాధి హామి పథకంలో నిర్ధేశించిన లక్ష్యాన్ని అందుకోవాలి**

**కర్నూలు విద్య, మే 13, ప్రభాతవార్తః** ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి చూపించకపోతే చర్యలు తప్పవని మండలస్థాయి అధికారులను జిల్లా కలెక్టరు జి సృజన హెచ్చరించారు. శనివారం ఎంపిడిఓ, హౌసింగ్ ఇంజనీర్లతో ఇళ్లనిర్మాణాల పురోగతిపై కలెక్టరు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఇళ్ళనిర్మాణానికి సంబంధించి బెస్‌మెంట్ లెవెల్ వరకు కట్టుకొని అపేసి ఉన్నారని అలాంటివారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తర్వాతి స్టేజ్‌కు వెళ్లకుండా అలా మధ్యలోనే వదిలేయకూడదని లబ్దిదారులను చేయాలని కలెక్టరు సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, తహాశీల్దార్‌లు హౌసింగ్ ఎఇలు ఈఅంశంపై దృష్టిసారించాలని కలెక్టరు సూచించారు. ఉపాధి హామి పనులకు సంబంధించి నిర్ధేశించిన లక్ష్యంలో నందవరం మండలం 25 శాతం, హాలాహరి మండలం 30 శాతం మాత్రమే పనులు కల్పించారని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు మండలం కూడ పనులు కల్పించడంలో వెనకబడి ఉందన్నారు. కొన్ని మండలాల్లో 80 శాతం పనులు కల్పిస్తే ఈ మండలాలు ఎందుకు వెనకబడి ఇంత తక్కువశాతం పనులు కల్పించారని సంబంధిత మండల ఎంపిడిఓలను కలెక్టరు నిలదీశారు. సరైన ప్రణాళికలు రూపొందించుకుని వచ్చే వారానికి లేబర్ మొబిలైజేషన్ శాతాన్ని పెంచేదిశగా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని, ఎంపిడిఓలను అద్చేశించారు.



## గడప గడప కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

**- నూతన సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రం ప్రారంభం**



**మహానంది, మే 13, ప్రభాతవార్తః** మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి పాల్గొన్నారు. 97వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సీతారామాపురానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఎంపీపీ యశ్వసీరెడ్డి, సర్పంచ్ తేజశ్వినిరెడ్డి, వైసీపీ నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటించి గడప గడపకు సంక్షేమ పతకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెసుకున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే వాటిని పరిస్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నూతనంగా గ్రామ సచివాలయం రూ.40 లక్షలతో నిర్మించారు. రూ.21 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.17 లక్షలతో హెల్త్‌సెంటర్‌ను నిరి మ్మించారు. వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు లబ్దిదారులకు వివరించి నాలుగు సంవత్సరాల్లో జగనన్న ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు తిరుగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శివనాగజ్యోతి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సినీపక్కీలో రూ.3.4 లక్షలు అపరహణ

**నంద్యాల క్రైం, మే 13, ప్రభాతవార్తః** నంద్యాలలో సినీ పక్కీలో రూ.3.4 లక్షల రూపాయలు అపహరణ చేశారు. పాణ్యం మండలం గగ్గుటూరు గ్రామానికి విజేశ్వర్‌రెడ్డి అనే రైతు నంద్యాలలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకొని వచ్చారు. డబ్బును డ్రా చేసుకున్న తరువాత మోటర్ సైకిల్ బా క్సులో డబ్బు పెట్టారు. ముందస్తుగానే గమనించిన దొంగలు మోటర్ సైకిల్ గాలితీశారు. విజేశ్వర్‌రెడ్డి పంక్షర్ అయిందని పంక్షర్‌షాపుకు వెళ్లాడు. పంక్షర్ వేయించుకున్న తరువాత సైడ్ బ్యాగులో ఉంచిన డబ్బును చుసుకున్నాడు. గుర్తుతెలియని దొంగలు బ్యాగులో ఉన్న నగదును అపరహణ చేశారు. డబ్బు పోయిందని లోబదిబోమంటూ అందోళన వ్యక్తం చేశారు. నంద్యాల టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను అశ్రయించారు. సిఐ ప్రభాకర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జలమయమైన అంగన్‌వాడి కేంద్రం

**- నీటిలో తేలియాడుతున్న పాల ప్యాకెట్లు,వస్తుసామాగ్రి**

**- ఇబ్బందులు పడుతున్న బాలింతలు,చిన్నారులు**



**ఆలూరు,మే 13,ప్రబాతవార్త :** మండల పరిధిలోని మణేకుర్తి గ్రామంలో ఎంపిపి పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్‌వాడి కేంద్రం జలమయమైంది. వివరాల్లోకి వెళితే పాఠశాలలోని సంపు పైప్ పగిలి అంగన్‌వాడి కేంద్రంలో 2అడుగుల నీరు చేరాయి. దీంతో పాలప్యాకెట్లు,సామాగ్రి నీటిలో తేలాడాయి. పాఠశాలలోని వర్షపునీరు బయటకి వెళ్లేందుకు దారి లేకపోవడంతో డ్రైనేజీ నీరు పాఠశాలలో చేరుతున్నాయి. డ్రైనేజీ,చీడపురుగులతో చిన్నారులు రోగాల బారిన పడతారని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. గతంలో పాఠశాల పక్కనే డ్రైనేజీ ఉన్నా జాతీయ రహదారి విస్తరణలో డ్రైనేజీని మూసివేశారు. తాత్కాలికంగా డ్రైనేజీని ఏర్పాటు చేస్తామన్న ఎస్ఆర్‌కె కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం మరచింది. గ్రామ సర్పంచ్,సచివాలయ అధికారులు మాత్రం ఈ సమస్య తమది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల,అంగన్‌వాడి,గ్రామప్రజల ప్రధాన సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించాలని గ్రామప్రజలు వేడుకుంటున్నారు.

## టిడిపి విజయాన్ని ఏ శక్తి అడ్డుకోజాలదు

**నంద్యాల్లో 16,17,18తేదిల్లో యువగళం పాదయాత్రకు ప్రణాళిక : మాజీ ఎమ్మెల్యే భూమా**



**నంద్యాల విద్య, మే 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలో టిడిపి ప్రభంజనాన్ని ప్రజల అబిష్టం మేరకు వస్తున్న జనాలను చూసి వైసీపీ నాయకుల్లో గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఏ శక్తి అడ్డుకోజాలదని మాజీ ఎమె ల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో గోస్పాడు, నంద్యాల, ప్రాంతానికి చెందిన టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16,17,18 తేదిల్లో నంద్యాల నియోజకవర్గం పర్యటనలో రాష్ట్ర కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయా త్రను విజయవంతం చేసేందుకు రోడ్డు మ్యాప్ ప్రణాళికను ఏర్పాటు చేశారు. పట్టణంలో పర్యటించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని వేలాది మందిగా తరలివచ్చే కార్యకర్తల కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పాదయాత్రను అడ్డుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని వాటి ఆటలు సాగనివ్వమని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతినియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న జన సమూహాన్ని చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని వారి అవినీతి చిట్టాలను ఒక్కొక్కటికిగా ప్రజల ముందు ఉంచడంతో వారు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని పేర్కొన్నారు. ప్రతికార్యకర్త నారా లోకేష్ పాదయా త్రను నంద్యాల నియోజకవర్గంలో విజయవంతం చేసేందుకు సిద్దంగా ఉండాలని ఆయన సూచించారు. సమావేశంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు గోస్పాడు, నంద్యాల ప్రాంతాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. మంచాల విజయభాస్కర్‌రెడ్డి, బాల సుబ్బారెడ్డి, కానాలపల్లె లక్ష్మీరెడ్డి, భూపాల్‌రెడ్డి, విశ్వేశర్‌రెడ్డి, తెళ్లపూరి తులశీశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, టిడిపి నంద్యాల అసెంబ్లీ పోల్ కో-అర్డినేటర్ కుందూరు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

## కమ్మనైన.. అమ్మ ప్రేమ..!

మానవ సృష్టికి జీవ నాదం..
అమ్మ అను రెండక్షరాల పదం..
అమ్మ అంటే బ్రహ్మకు ప్రతి రూపం..
బతికేందుకు గమ్యం చూపు దీపం..
అమ్మ గర్భగుడిలో ఊపిరి పోసుకుని..
అమె చల్లని ఒడిలో తొలి పాఠం నేర్చుకుని..
అనంత ప్రపంచంలోకి అడుగు పెట్టిన
ఓ శిశువా..
అమ్మ అను శబ్దం నీవు చదివిన తొలి వేదం..
అమ్మ అని స్మరిస్తే శుభప్రదం..
అమ్మను పూజిసే సుఖప్రదం..
ఆది గురువు అమ్మ..తొలి స్నేహం అమ్మ..
తల్లి ప్రేమకు లేవు హద్దులు..
అమ్మ అను మాట.. దైవమిచ్చిన కలిమి మూట..
జన్మనిచ్చిన తల్లి.. బిడ్డల పాలిట అమృత వల్లి..
లాలి జోల పాటతో.. సుకుమారపు
పూల బాటలో..
నడిపించి అల్లారు ముద్దుగా పెంచి..
వినయ విధేయతలతో తీర్చి దిద్దిన అమ్మకు
పాదాభివందనం..
నేడు మాతృమూర్తి దినోత్సవం
సందర్భంగా..కన్నీటి అభిషేకం..

కొమ్ము రామన్న.. కోసిగి, ప్రభాతవార్త..



# నిఘా నీడలో పల్లెలు..!

**- నిఘానేత్రాల ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం**

**- సిసి కెమెరాలు రికార్డింగ్‌తో సత్వరమే కేసులు చేధింపు**





**హాలహర్వి,మే 13,ప్రబాతవార్త :** ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లలో,దేవాలయాల్లో పట్టపగలే దొంగతనాలు,నేరాలు,దౌర్జన్యాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. దీంతో ప్రస్తుతం మండలంలో దొంగతనాలు, నేరాలు, దౌర్జన్యాలు,అసాంఘిక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. అంతేకాకుండ కేసులు సత్వరమే చేధిస్తున్నారు. హాలహర్వి మండలంలో 15గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపు 25దేవాలయాలు,10 చర్చిలు,5 మసీదులు ఉన్నాయి. హాలహర్వి పోలీసులు నిరంతరం గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. రాత్రి పూట పోలీసులు గస్తీ ఉంటూ అసాంఘిక కార్యకలాపాలను అరికడుతున్నారు. నిఘానేత్రాల ద్వారా పోలీసులు మరెన్నో కేసులు చేధిస్తున్నారు. మండలంలోని 15గ్రామ పంచాయతీల్లో ప్రధాన వీధులు, దేవాలయాల్లో, చర్చిల్లో,మసీదుల్లో పోలీస్ కంట్రోల్ రూం అనుసంధానంగా అన్ని పంచాయతీల్లో సిసి కెమెరాలు ఎస్ఐ విజయ్‌కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల్లో అసాంఘిక శక్తుల కదలికలను పసిగడుతున్నారు. సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. రాత్రి వేళల్లోనూ దృశ్యాలను సిసి కెమెరాలు స్పష్టంగా చిత్రీకరిస్తునా న్నయి.

**విరుపాపురం దేవాలయంలో చోరీ కేసును మూడురోజుల్లో చేధించిన మహిళా పోలీస్ :** విరుపాపురం గ్రామంలో రెండేళ్ల క్రితం బలుగోట బసవేశ్వర స్వామి దేవాలయంలో భారీగా దొంగతనం జరిగింది. దాదాపు రూ.10లక్షలు విలువ చేసే బంగారం,వెండి స్వామి వారి ఆభరణాలు దొంగలు ఎత్తుకు పోయారు. ఈకేసును విరుపాపురం గ్రామ సచివాలయ మహిళా పోలీస్ గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు అనుమానితులను గ్రామంలో ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పుటేజ్ ద్వారా దొంగతనం చేసిన నింధితులను మూడురోజుల్లో పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించింది. మహిళా పోలీస్ అందించిన సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దొంగలను పట్టుకుని కేసు నమోదు చేశారు. నింధితుల నుంచి స్వామి వారి ఆభరణాలు,హుండీ డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో క్షేత్రగుడి ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగిన దొంగతనం కేసు కూడా సిసి కెమెరా ఫుటేజ్‌ల ద్వారా కేసును చేధించారు. అంతేకాకుండ 2020లో ఓ మహిళను హత్య చేసి బాపురం ఎల్ఎల్‌సి కాలువలో పడేసిన కేసును అప్పటి ఎస్ఐ ఆశాలత సిసి కెమెరా ఫుటేజ్‌ల ద్వారా కేసును చేధించి నింధితులను పట్టుకున్నారు.

**నిరంతరం నిఘా :** మండలంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండ వాటి పనితీరును హాలహర్వి ఎస్ఐ విజయ్‌కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. కెమెరాలు నిరంతరం 360డిగ్రీల్లో తిరుగుతూ ప్రతి దృశ్యాన్ని రికార్డు చేస్తున్నాయి. నేరాలపైనే కాకుండ ట్రాఫిక్ సమస్యలు, దౌర జ్న్యాలు ,అక్రమ మద్యం,ఇసుక తరలింపు,కర్ణాటక మద్యంపైన నిఘా పెడుతున్నాయి. ఏదైనా వాహనం చోరీకి గురైతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చాలు వెంటనే ఆ చోరీ ఎలా జరిగింది..ఎక్కడ ఏ ప్రాంతంలో జరిగింది..అనే అంశా లను తెలుసుకుని వెంటనే పట్టుకునేలా గుర్తిస్తోంది. మండ లంలోని సిసి కెమెరాలతో గ్రామాల్లో జరిగే నేరాలు, దౌర్జన్యాలు, అసాం ఘిక కార్యకలాపాలు వెంటనే చేధించేలా నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడంతోప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఎస్ఐ పనితీరుపై ప్రజలు హర్షం :** హాలహర్వి ఎస్ఐగా విజయ్‌కుమార్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి మండలంలోని అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయి. నిరంతరం ఎస్ఐ విజయ్‌కుమార్ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తుండడంతో మండలంలో కర్ణాటక మద్యం,ఇసుక అక్రమ రవాణా తదితర అసాంఘిక కార్యకలాపాలు తగ్గాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండ లోక్‌అదాలత్‌లో ఎక్కువ పెండింగ్ కేసులు పరిష్కరించడంతో రెండుసార్లు ఎస్‌పి చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఐగా అవార్డులు అందుకున్నాడు.

**ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశాం : ఎస్ఐ విజయ్‌కుమార్**

మండలంలోని అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాం. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు దాతల సహాయంతో ప్రతి గ్రామంలో ప్రధాన వీధుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశాం. ఈ సిసి కెమెరాల వల్ల గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలు,దొంగతనాలు తదితర సమస్యలు క్షణంలోనే తెలుస్తున్నాయి. అక్రమ మద్యం,అక్రమ ఇసుక తరలింపు వంటి చట్ట విరుద్ధమైన పనులు తెలుసుకుంటున్నాం. సిసి కెమెరాలు ఉండడం వల్ల గ్రామాల్లో నేరాలు తగ్గు ముఖం పట్టాయి. నిఘా నేత్రాల వల్ల చోరీలు,దౌర్జన్యాలు,అసాంఘిక కార్యకలాపాలకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మండలంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాం. రాత్రి పూట గస్తీ నిర్వహిస్తున్నాం. నేరాలు చేధింపుల్లో ప్రజలు సహకరించాలి.